




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 201 | ది. 16-10-2025 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 201 | Date : 16-10-2025 | Thursday | Pages : 8 | Rs.1/- |






GST కార్డ్: మీరు ఎంత ఆదా చేశారో తెలుసుకోండి

GST 2.0 సంస్కరణల ఉత్సవ్ కార్యక్రమం మరియు
అభివృద్ధి కార్యక్రమాల కోసం కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌కు విచ్చేస్తున్న..

గౌ॥ భారత ప్రధాని

## శ్రీ నరేంద్ర మోదీ గారికి

గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

## శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు

## మరియు ఆంధ్ర రాష్ట్ర ప్రజల సహృదయ సుస్వాగతం!

16 అక్టోబర్ 2025, సాయంత్రం 4 గంటలకు రాగమయూరి గ్రీన్ హిల్స్‌లో

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ

### ప్రధాని పాల్గొనే కార్యక్రమాలు

గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారిచే రూ.13,429 కోట్లు విలువైన ప్రాజెక్టుల
శంకుస్థాపన I ప్రారంభోత్సవాలు I జాతికి అంకితం

### శంకుస్థాపనలు

- కర్నూలులో రూ.2,886 కోట్ల విద్యుత్ ప్రాజెక్టులు
- కర్నూలు జిల్లా, ఓర్వకల్లులో రూ.2,786 కోట్ల పారిశ్రామిక కేంద్రం
- కడప జిల్లా, కొప్పర్తిలో రూ.2,136 కోట్ల పారిశ్రామిక కేంద్రం
- రూ.677 కోట్లతో చేపడుతున్న రైల్వే ప్రాజెక్టులు
- రూ.964 కోట్లతో చేపడుతున్న సబ్బవరం-షీలా నగర్ రోడ్డు

### ప్రారంభోత్సవాలు

- రూ.1,142 కోట్లతో చేపట్టిన 6 రహదారి ప్రాజెక్టులు
- కృష్ణాజిల్లా, నిమ్మలూరులో రూ.362 కోట్లతో చేపట్టిన రక్షణ పరికరాల ఉత్పత్తి ప్రాజెక్టు
- రూ.200 కోట్లతో చిత్తూరులో చేపట్టిన ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్

### జాతికి అంకితం

- రూ.546 కోట్లతో చేపట్టి పూర్తిచేసిన రైల్వే ప్రాజెక్టులు
- రూ.1,730 కోట్లతో నిర్మించిన 422 కి.మీ.ల శ్రీకాకుళం-అంగుల్ సహజ వాయు పైప్‌లైన్

జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

జీఎస్టీ లాభాలకు ధన్యవాదాలు - ప్రధాని, ముఖ్యమంత్రి కృషికి అభినందనలు

## పెన్నులు,ప్యాడ్లు పంపిణీ చేసిన శేషు ఫ్రెండ్స్



**నందిగామ/వీరులపాడు,అక్టోబరు 15 (వార్తాప్రభ) :** మంగళవారం జుజ్జూరు మండల పరిధిలోని జుజ్జురు గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలోనీ పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్ధులకు నియోజకవర్గ ఐ టిడిపి అధ్యక్షులు కొమ్మూరు శేషు పుట్టినరోజులు పురస్కరించుకొని శేషు ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో భాష , పూర్ణ, తరుణ్, గోపి, శ్రీను శేషు ఫ్రెండ్స్ సర్కిల్ పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం 95 వ జన్మదిన వేడుకలు



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 15 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా నూజివీడు మండలం మద్దికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారతరత్న 11వ భారత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 95 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం నేటి తరం విద్యార్థులకు ఆదర్శనీయమని నిరుపేద కుటుంబంలో జన్మించిన సైన్స్ పట్ల పరిశీలనా పరిశోధన అంశాల ద్వారా సమాజంలో గొప్ప స్థానాన్ని సాధించవచ్చని కలాం జీవితం అందుకు నిదర్శనమని ప్రధానోపాధ్యాయులు సూచించారు. ఈ సందర్భంగా ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏపీజే అబ్దుల్ కలాం మిస్సైల్ మెన్ ఆఫ్ ఇండియా గా మరియు భారత రాష్ట్రపతిగా విశేష సేవలు అందించి ఐఐఎం షెల్లాంగ్ నందు విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తూ మరణించారని అందుకే ఆయన పుట్టినరోజులు ప్రపంచ విద్యార్థుల దినోత్సవం గా మనందరం జరుపుకుంటాము. ఈ కార్యక్రమంలో మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు తొమ్మండ్రు యువరాజు, ఉపాధ్యాయులు కే నవ్య, జే పద్మ, బి జాన్సన్, బి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డపాడు సర్పంచ్ కు ఎమ్మెల్యే వర్ల పరామర్శ





**తోట్లవల్లూరు,అక్టోబరు 15 (వార్తాప్రభ) :** బొడ్డపాడు సర్పంచ్ మూడే శివశంకరరావు ను పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా బుధవారం పరామర్శించారు. శివశంకరరావు మాతృమూర్తి మూడే సుశీల (70) మంగళవారం మధ్యాహ్నం మృతి చెందారు. ఆమె పార్థివ దేహాన్ని ఎమ్మెల్యే కుమార్ రాజా బుధవారం సందర్శించి నివాళులర్పించారు. సుశీల మృతికి కారణాలను తెలుసుకోవడంతో పాటు శివశంకర్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని సూచించారు. టిడిపి మండల అధ్యక్షుడు వీరపనేని శివరాం, జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షుడు రామినేని కుటుంబయ్య, టిడిపి నాయకులు చింతపల్లి వెంకటేశ్వరరావు, ఆచంట కోటి బాబు, లంకపల్లి సురేష్ తదితరులు శంకర్ ను పరామర్శించిన వారిలో ఉన్నారు.

## మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయ హుండీ ఆదాయం రూ.97,50,092లు



**మోపిదేవి/అవనిగడ్డ,అక్టోబరు 15 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా, మోపిదేవి గ్రామంలో స్వయంభువుగా కొలువుతీరిన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయ హుండీల ఆదాయం బుధవారం లెక్కించారు. హుండీల ఆదాయం లెక్కింపు కార్యక్రమం ఆలయ డిప్యూటీ కమిషనర్ & కార్యనిర్వహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాద రావు ఆధ్వర్యంలో, దేవాదాయ ధర్మాదాయ శాఖ కృష్ణా జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఎన్.వి. సాంబశివరావు , మచిలీపట్నం డివిజన్ తనిఖీ అధికారి కె. శ్రీనివాసరావుల పర్యవేక్షణలో జరిగింది. సదరు హుండీలు 97 రోజుల కాల పరిమితికి తెరవబడిన హుండీల లెక్కింపు ప్రకారం రూ.97,50,092/- (తొంభై ఏడు లక్షల యాభై వేల తొంభై రెండు రూపాయలు) నగదు ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. అదేవిధంగా హుండీల నుండి వెండి - 1 కిలో 452 గ్రాములు, బంగారం - 41 గ్రాముల 432 మిల్లీగ్రాములు, అమెరికన్ డాలర్లు - 87, ఆస్ట్రేలియన్ డాలర్లు - 5 లభించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ అచ్యుత మధుసూదన్ రావు , ఆలయ సిబ్బంది, మోపిదేవి స్టేట్ బ్యాంక్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, సేవా సమితి సభ్యులు, గ్రామస్థులు , తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ ఎక్సైజ్ స్టేషన్ అండగా..
# బ్రాందీ షాపుల బరితెగింపు

● సమయపాలన లేదు ● ఎంఆర్పీ ధర లేదు





**కాకినాడ,అక్టోబరు 15 (వార్తాప్రభ) :** కాకినాడ సౌత్ ఎక్సైజ్ శాఖ స్టేషన్ అధికారుల అండగా మద్యం వ్యాపారులు బరితెగింపుతో అమ్మకాలు సాగిస్తున్నారు. సౌత్ స్టేషన్ పరిధిలో గల మద్యం షాపులు వేలాపాలా లేకుండా షాపు షట్టర్లకు కన్నాలు పెట్టి అమ్మకాలు యథేచ్ఛగా సాగిస్తున్నారు. మద్యం దుకాణాలు మూసి ఉన్నా ... మద్యం అమ్మకాలు మాత్రం సాగిపోతాయి. కాకినాడ నగరంలో సౌత్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అధికారులకు దండిగా సొమ్ములు ముట్టజెప్పడంతో కన్నులు ఉండి గుడ్డి వారి చందంగా సౌత్ ఎక్సైజ్ స్టేషన్ పర్యావేక్షణ అధికారులు వ్యవహరిస్తున్నారు. ముడుపులు తీసుకుని ఇష్టారాజ్యంగా మద్యం విక్రయాలు ఎక్సైజ్ అధికారులు జారీ చేసిన మౌఖిక ఆదేశాలతో బ్రాందీ షాపుల వారు బరితెగించి బాటిల్ పై ఉన్న ధరకంటే అధికంగా వసూలు చేస్తూ మద్యపాన ప్రియులను దోచుకుంటున్నారు. ముడుపులు దండిగా ముట్టడంతో పత్రికల్లో ప్రచురితమైన వార్తా కథనాలను సైతం పట్టించుకునే పాపాన పోలేదు. కాకినాడ సౌత్ పరిధిలోను,సినిమా రోడ్డులో నిత్యం జరిగే అక్రమ మద్యం అమ్మకాలు సాగించే బ్రాందీ షాపుల పై జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

# చీడ చెదలు పురుగులను నివారించాలి

-లయన్ డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు



**విస్సన్నపేట,అక్టోబరు 15 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో సుదీర్ఘకాలంగా తెలుగుదేశం పార్టీలో సేవలందించిన ల్యాండ్ లార్డ్ డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు పార్టీ సేవలకు దూరంగా ఉంటున్నట్లు మీడియా సమావేశంలో తెలియజేయడంతో పరిసర ప్రాంత వాసులు కంగు తిన్నారు. రాష్ట్రస్థాయిలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగాను, డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్, క్యాబినెట్ మంత్రివర్యులుగా నారా లోకేష్ బాబు మంచి సేవలు అందిస్తున్నారని ప్రభుత్వ పరంగా జన రంజక పాలన అందిస్తున్న స్థానికంగా పార్టీలో చెదలు చీడ పురుగులు ఉన్నాయని వాటిని నిర్వహించకపోతే పార్టీకి తీవ్ర నష్టమని 74 సంవత్సరాలు దాటిన తాను ప్రశాంత జీవితాన్ని గడుపుదాం అనుకుంటున్నానని నిరంతరం మానసిక ఒత్తిడిలతో ఉండటం కష్టంగా ఉన్నదని అందువలననే టిడిపి పార్టీకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను అన్నారు. ప్రెస్ మీట్ సమయంలో నియోజకవర్గ స్థాయి జిల్లా నాయకులు ఫోన్ చేసిన నేను తర్వాత మాట్లాడతానని ఎన్ టి వెంకటేశ్వరరావు దాటవేయటం చెప్పుకోవచ్చు. లక్షల రూపాయల ఖర్చు చేసి పార్టీకి సేవలు అందించిన ఆయన హఠాత్తుగా దూరంగా ఉంటానని ప్రకటించడం పలు అనుమానాలకు తావిస్తుంది. ప్రజా సేవకు ఖర్చులకు వెనకాడని ఆయన మానసిక ఒత్తిడికి గురయ్యాయని చెప్పటం ఆయన కళ్ళల్లో నీళ్లు తిరగటం హృదయానికి మానని గాయం ఏదో అయిందని మండలంలో ఆయన టిడిపి పార్టీకి దూరమైతే ఒక పిల్లర్ లేనట్లేనని సర్వత్రా అనుకుంటున్నారు.

# గాంధీ శిల్ప బజార్‌కు విశేష స్పందన..

● దేశవ్యాప్త హస్తకళా ఉత్పత్తులు ఒకే వేదికపై ● ప్రదర్శన, అమ్మకాలు మరో నాలుగు రోజులే

● ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవాలి: లేపాక్షి వీసీ, ఎండీ ఎం.విశ్వ







**విజయవాడ,అక్టోబరు 15 (వార్తాప్రభ) :** దేశ సాంస్కృతిక వైభవానికి చిహ్నాలైన చేనేత, హస్తకళా ఉత్పత్తుల విశిష్ట సంపదను భావితరాలకు అందించాలనే ప్రయత్నంలో భాగంగా నగరంలో ఈ నెల 10న ప్రారంభించిన గాంధీ శిల్ప బజార్‌కు విశేష స్పందన లభిస్తోందని.. దేశవ్యాప్త హస్తకళా ఉత్పత్తులు ఒకే వేదికపై అందుబాటులో ఉన్న శిల్ప బజార్ ఈ నెల 19వ తేదీ వరకు మరో నాలుగు రోజులే అందుబాటులో ఉంటుందని, ఔత్సాహికులు సందర్శించి కళాకారులను ప్రోత్సహించాలని లేపాక్షి వీసీ, ఎండీ ఎం.విశ్వ బుధవారం తెలిపారు. విజయవాడ పటమట ఎన్‌టీఆర్ సర్కిల్ సమీపంలోని మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో అఖిల భారత హస్తకళా వస్తువులు, కళాత్మక వస్త్ర ప్రదర్శన, అమ్మకం వేదిక గాంధీ శిల్ప బజార్‌లో దేశ వ్యాప్తంగా హస్తకళాకారులు తయారుచేసిన ఉత్పత్తులను ఒకే వేదికపై తీసుకువచ్చి ప్రదర్శించడంతో పాటు అమ్మకాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కమిషనర్ సహకారంతో నిర్వహిస్తున్న గాంధీ శిల్ప బజార్‌లో మంగళగిరి, పోచంపల్లి, వెంకటగిరి, గద్వాల్, సిద్దిపేట్, నారాయణపేట్, చీరాల, కలంకారి, బాటిక్ ప్రింటింగ్, బెంగాలి కాటన్, కాశ్మీరి సిల్క్, కోసా సిల్క్, మధురై, లక్నో చికన్ వర్క్, నారాయణవరం, గాగ్రా చోళి, కాటన్ ప్రింటెడ్, సంబల్పూర్, కోసా (టస్సర్), అప్లిక్ వర్క్, ప్యాచ్ వర్క్, ఖాదీ మెటీరియల్, బెడ్ షీట్స్ వంటివి అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు గాంధీ శిల్ప బజార్ అందుబాటులో ఉంటుందని, రూ. కోటి విలువైన అమ్మకాలు లక్ష్యం కాగా ఇప్పటివరకు రూ. 40 లక్షల విలువైన వస్తువులను ఔత్సాహికులు కొనుగోలు చేసినట్లు లేపాక్షి వీసీ, ఎండీ ఎం.విశ్వ వెల్లడించారు.

# ఘనంగా డా. ఏ.పీ.జే. అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

-విద్యార్థుల్లో జాతీయ స్ఫూర్తి - కలాం మాస్కులతో ప్రత్యేక ఆకర్షణ





**తిరుపతి,అక్టోబరు 15 (వార్తాప్రభ) :** భారత రత్న, మాజీ రాష్ట్రపతి డా. ఏ.పీ.జే. అబ్దుల్ కలాం గారి 94వ జయంతి సందర్భంగా, బుధవారం తిరుపతిలోని స్ప్రింగ్ డేల్ పబ్లిక్ స్కూల్లో తిరుపతి సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో అద్భుతమైన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం డా. కలాం గారి ఆశయాలను, 'మిస్సైల్ మ్యాన్' స్ఫూర్తిని యువతకు అందించే లక్ష్యంతో జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా తూడా ఛైర్మన్, టీటీడీ బోర్డు సభ్యులు సి. దివాకర్ రెడ్డి మరియు వైస్-ఛాన్సలర్, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఉమా వెన్నం హాజరయ్యారు. సి. దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, కలాం గారు చూపిన నిరాడంబర జీవితాన్ని, దేశం పట్ల ఆయన అంకితభావాన్ని గుర్తు చేశారు. "మీరందరూ ధరించిన ఈ కలాం మాస్కులు కేవలం ముసుగులు కావు, భవిష్యత్తులో దేశం పట్ల మీరు వహించబోయే బాధ్యతకు చిహ్నాలు" అని వ్యాఖ్యానించారు. 2020 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలన్న కలాం గారి కలను నిజం చేయగలిగే శక్తి యువతలోనే ఉందని ఆయన ఉద్ఘాటించారు. ప్రొఫెసర్ ఉమా వెన్నం మాట్లాడుతూ, కలాం గారు కోరుకున్న విధంగా ఆయనను కేవలం రాష్ట్రపతిగా కాకుండా, ఒక ఉత్తమ ఉపాధ్యాయుడుగా గుర్తుంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. "జ్ఞానం కోసం తపన, ఆత్మవిశ్వాసం, నిజాయితీతో కూడిన సమగ్రత" అనే మూడు ముఖ్య మంత్రాలను విద్యార్థులు తమ జీవితాల్లో పాటించాలని కోరారు. అలాగే, స్త్రీ విద్యకు కలాం గారు ఇచ్చిన ప్రాధాన్యతను వివరిస్తూ, ఆడపిల్లలు ఆకాశమే హద్దుగా భావించి ముందుకు సాగాలని ప్రోత్సహించారు. తిరుపతి సిటీ ఛాంబర్ అధ్యక్షుడు ఆయుబ్ ఖాన్ , వ్యవస్థాపక కార్యదర్శి వై. షణ్ముగం మాట్లాడుతూ డా. కలాం గారి జయంతి వేడుకలు విద్యార్థుల్లో జాతీయత, విజ్ఞాన స్ఫూర్తిని నింపి, మరపురాని సందేశాన్ని అందించాయని తెలుపుతూ ఛాంబర్ ద్వారా గత 28 సంవత్సరాలుగా సమాజ అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరూ డా. కలాం పై తమ అభిమానాన్ని, గౌరవాన్ని చాటుతూ కలాం మాస్కులు ధరించారు. విద్యార్థుల ముఖాలపై కలాం రూపాలు జాతీయ స్ఫూర్తిని, ప్రత్యేక ఆకర్షణను నింపాయి. ఈ దృశ్యం ఆహూతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో తిరుపతి సిటీ ఛాంబర్ అధ్యక్షుడు ఆయుబ్ ఖాన్ , వ్యవస్థాపక కార్యదర్శి వై. షణ్ముగం , స్కూల్ ప్రిన్సిపాల్ అనురాధ, సాంబశివా రెడ్డి, విశ్రాంత ప్రొఫెసర్లు కరుణానిధి, స్వరాజ్యలక్ష్మి మరియు స్టాన్లీ జయకుమార్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణలో ఉప్పాల రాము



**పెడన,అక్టోబరు 15 (వార్తాప్రభ) :** కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గం ఇంచార్జ్ ఉప్పాల రాము బుధవారం నిడమర్రు గ్రామంలో పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ లో భాగంగా కృత్తివెన్ను మండలం,నిడమర్రు గ్రామంలో సుమారుగా 1500 సంతకలు సేకరించాలని కోరిన పెడన నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉప్పాల రాము ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు జడ్పీటీసీ మైలా రత్నకుమారి ఎంపీపీ కూనసాని గరుడప్రసాద్ (తాతాజీ) నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గూగుల్ రాకతో రెండు లక్షల ఉద్యోగాలు కల్పన టీడీపీ నేతలు వెల్లడి



**కాకినాడ,అక్టోబరు 15 (వార్తాప్రభ) :** ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్ వల్ల ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కలిపి మొత్తం రెండు లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయని టీడీపీ నేతలు స్పష్టం చేశారు. ఈ గూగుల్ సంస్థను విశాఖకు తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం ఏర్పడిన 13 నెలల నుండి సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి లోకేష్ ఎంతోగానో శ్రమించారని అది నేటికి సాకారము అవుతున్నట్లు చెప్పారు. బుధవారం కాకినాడ జిల్లా టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మలతో కలిసి ఆ పార్టీ నేతలు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షా 35 కోట్లతో గూగుల్ సంస్థ విశాఖలో భారీ డేటా సెంటర్ ఏర్పాటు ద్వారా లక్ష మందికి పరోక్షంగాను మరో 80 వేల మందికి పరోక్షంగాను ఉపాధి లభిస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్ వ్యవహరించిన కక్షపూరిత పాలన వల్ల రాష్ట్రానికి ఎటువంటి పరిశ్రమలు రాకపోగా 10 లక్షల కోట్లు అప్పులు మిగిల్చారన్నారు. సీఎం చంద్రబాబు తనకున్న పరిచయాలతో రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకువచ్చి సంక్షోభంలో కూడా సంక్షేమాన్ని అందిస్తున్నారని చెప్పారు. మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్రంలో ఇప్పటివరకు 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద ప్రాజెక్టు తీసుకురావడంలో విశేష కృషి చేసిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నాయకత్వానికి జ్యోతుల నవీన్ కుమార్, సానా సతీష్ బాబు, కర్రి పద్మశ్రీ, వర్మలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, నురుకుర్తి వెంకటేశ్వరరావు, సుంకర పావని, ఎండి జహీరుద్దీన్ జిలానీ, చప్పిడి వెంకటేశ్వరరావు, బోళ్ళ కృష్ణ మోహన్, కాకరాపల్లి చలపతి, మేకా లక్ష్మణ మూర్తి, ఆళ్ల బాలకృష్ణ, దేవు వెంకన్న, తలాటం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుతల కాటమరాజు దేవాలయం వరకు బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించండి

● ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ వినతి



**మార్కాపురం,అక్టోబరు 15 (వార్తాప్రభ) :** ప్రకాశం జిల్లా ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ని కలిసి శ్రీ వేణుతల కాటంరాజు దేవాలయం వరకు బస్సు సౌకర్యాన్ని కొనసాగించవలసిందిగా ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ కోరారు. బుధవారం ఒంగోలులోని రీజనల్ మేనేజర్ ఆర్టీసీ వారిని కలిసిన సందర్భంగా గతంలో జమ్మనపల్లి సుంకేసుల కలనూతల గుండం చర్ల కాటంరాజు దేవాలయం మరియు రంగాపురం గ్రామాల వరకు ఆర్టీసీ బస్సులు ప్రయాణికుల సౌకర్యం కోసం ఏర్పాటు చేశారని కానీ అర్ధాంతరంగా ఆ బస్సును నిలిపివేయడంతో గుణ్ణం చర్ల వరకు మాత్రమే బస్సు నడుస్తుండడంతో కాటంరాజు గుడికి గాని, రంగాపురం వరకు గాని వెళ్లే ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలియజేశారు. ప్రతి గురువారం ఆదివారం రోజుల్లో వందల సంఖ్యలో వస్తున్నటువంటి భక్తులకు బస్సు సౌకర్యం ఉందన్న విషయం గ్రామాలలో దండోరా వేయించి తెలియజేస్తామని తిరిగి రంగాపురం వరకు బస్సు నడపాలని ఆలయ కమిటీ చైర్మన్ ఆర్ ఎం కి మనవి చేయడం జరిగింది. మార్కాపురం నుండి ఈ బస్సును కొనసాగించాలని తద్వారా ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా ఆలయ దర్శనం చేసుకోవచ్చని ఆయన విశదీకరించారు. ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ని కలిసి వినతి పత్రం సమర్పించిన వారిలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బంక చిరంజీవి యాదవ్ కూడా ఉన్నారు.

## మయూరి శ్యామ్ దాతృత్వంతో వసతి గృహంలో అన్న దానం





**గూడూరు, అక్టోబరు 15 (వార్తాప్రభ) :** శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) దాతృతమ్ తో గుడూరు పట్టణం గమళ్ళపాలెంలో ఉన్న ఓం సాయి రాం వసతి గృహం లోని 40 మంది నిరాశ్రయలకు నెలలో ఒక రోజు క్రమం తప్పకుండా జరిగే అన్నదాన కార్యక్రమాన్ని ఈ రోజు నిర్వహించడం జరిగింది. మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ వచ్చేది శీతాకాలం కనుక మీ ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొని మీ జీవితాన్ని ఆనందంగా గడపాలని , అదే విధంగా తను చేయు ఈ సేవా కార్యక్రమాలకు ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్ముడు ఆశీస్సులు , తన తల్లిదండ్రులు కీర్తిశేషులు బండి కృష్ణయ్య , బండి వనమ్మ దీవెనలుతో పాటు మయూరి స్వీట్స్ & బేకరీ మరియు వనజాకృష్ణ కళ్యాణమండపం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతున్నదని మయూరి శ్యామ్ యాదవ్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మయూరి శ్యామ్ యాదవ్,సతీమణి మహేశ్వరి మరియు కేర్ టేకర్ కళ్యాణి పాల్గొన్నారు.



దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టుకు భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



సెల్ నెం. 9949010118

నందన్ ఎలక్ట్రానిక్స్

డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కెమెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ




Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 201 | ది. 16-10-2025 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 201 | Date : 16-10-2025 | Thursday | Pages : 8 | Rs.1/- |


# పొదుపు పండుగ వేడుకలకు ప్రధాని రాక

- సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ వేడుకల్లో పాల్గొననున్న ప్రధాని మోదీ
- భారీ బహిరంగ సభకు బ్రహ్మాండమైన ఏర్పాట్లు
- రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న ప్రధాని
- శ్రీశైల దివ్యక్షేత్రంలో మహాదేవుణ్ణి దర్శించుకోనున్న ప్రధాని మోదీ
- ప్రధాని పర్యటన ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నిరంతర పర్యవేక్షణ
- వారం రోజుల నుంచి కర్నూలులో మకాం వేసిన మంత్రులు









**అమరావతి,అక్టోబరు 15 (వార్తాప్రభ) :** జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ధరల భారాన్ని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేపడుతోంది. జీఎస్టీ సంస్కరణల నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రచార కార్యక్రమాన్ని పండుగలా జరుపుతోంది. దసరా నుంచి దీపావళి వరకు సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరుతో ఈ ప్రచారాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రజలపై సుమారు రూ. 8 వేల కోట్ల మేర భారం తగ్గుతుందని ఓ అంచనా. ఈ క్రమంలో ప్రధాని తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేపడుతోంది. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు గురువారం ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి రానున్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగే బహిరంగ సభలో ప్రధాని పాల్గొననున్నారు. అలాగే సభకు వచ్చే ముందు శ్రీశైలం దివ్యక్షేత్రానికి వెళ్లి జ్యోతిర్లింగ మూర్తి శివుణ్ణి, శక్తిపీఠంలో కొలువైన భ్రమరాంబిక దేవిని ప్రధాని మోదీ దర్శించుకుంటారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. 2024 ఎన్నికల తర్వాత అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కూటమి నేతృత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడిన తర్వాత ఏపీలో ప్రధాని విశాఖ, అమరావతి ప్రాంతాల్లో పర్యటించారు. గురువారం రాయలసీమ ప్రాంతంలో ప్రధాని పర్యటన జరగనుంది.

**ముఖ్యమంత్రి మానిటరింగ్... మంత్రుల మకాం..** ఇక ప్రధాని పర్యటనను సూపర్ సక్సెస్ చేసేందుకు సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే ఉన్నారు. అలాగే జీఎస్టీ సంస్కరణలపై క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ప్రచారానికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉన్నారు. సభకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు శ్రీశైల క్షేత్రాన్ని ప్రధాని సందర్శిస్తుండటంతో ఆ దేవాలయంలో ఏర్పాట్లను.. ప్రధాని దృష్టికి తీసుకురావాల్సిన అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఎప్పటికప్పుడు చర్చిస్తూనే ఉన్నారు. ఇక కర్నూలు జిల్లాలో మంత్రులు దాదాపు వారం రోజుల నుంచి మకాం వేశారు. సభ ఏర్పాట్లపై దగ్గరుండి పర్యవేక్షించారు. శాఖల వారీగా బాధ్యతలు పంచుకుంటూ.. సమిష్టిగా సభకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించుకుంటూ వారం రోజుల నుంచి కర్నూలులోనే ఉన్నారు మంత్రులు.

**రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న ప్రధాని..** కర్నూలు, నంద్యాల జిల్లాలో ప్రధాని పర్యటన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ భారీ ఎత్తున ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలను చేపట్టనున్నారు. మొత్తంగా రూ. 13,429 కోట్ల మేర అభివృద్ధి పనులకు మోదీ శ్రీకారం చుట్టనున్నారు. వీటిల్లో కొన్ని శంకుస్థాపనలు, కొన్ని ప్రారంభోత్సవాలు ఉండగా.. ఓ రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు ప్రధాని. రూ. 9449 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేస్తుండగా... రూ. 1704 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించనున్నారు. ఇక రూ. 2276 కోట్ల విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు.

## జీఎస్టీ సంస్కరణలపై భారీ ప్రచారం... సభకు భారీ ఏర్పాట్లు..

జీఎస్టీ 2.0 నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ నుంచి భారీ ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమం చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఈ ప్రచారంలో భాగమైంది. మండల స్థాయి మొదలుకుని జిల్లా స్థాయి వరకు పెద్ద ఎత్తున జీఎస్టీ సంస్కరణలపై కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించారు. అలాగే వివిధ విద్యా సంస్థల్లో కూడా జీఎస్టీ సంస్కరణలపై రకరకాల పోటీలు నిర్వహించారు. వినియోగదారులకు జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే లబ్ధిని ఇంటింటికి తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా... కూటమికి చెందిన మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు కూడా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించారు. యోగా డే సందర్భంగా ప్రభుత్వం ఏ స్థాయిలో ప్రచారం చేపట్టిందో... ఇప్పుడు సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమాన్ని అంతే ప్రతిష్టాత్మకంగా తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. మండలాల వారీగా, జిల్లాల వారీగా జరుగుతున్న కార్యక్రమాల పర్యవేక్షణకు.. మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా ఓ డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని మరీ జీఎస్టీ సంస్కరణలపై ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం, కూటమికి చెందిన మూడు పార్టీలు చేపట్టాయి. ప్రస్తుతానికి 90 వేలకు పైగా ఈవెంట్లను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమం సూపర్ సక్సెస్ అయిన క్రమంలో కర్నూలులో ప్రధాని హాజరు కానున్న భారీ బహిరంగ సభను అంతే సక్సెస్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసింది. వివిధ శాఖల సమన్వయంతో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా.. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది రాష్ట్ర ప్రభుత్వం. గత 15 రోజుల నుంచి వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు నిరంతరం కర్నూలు సభను మానిటర్ చేస్తున్నారు. సభకు వచ్చే వారికి భోజన సౌకర్యం మొదులుకుని... పార్కింగ్, సభలో సీటింగ్ ఏర్పాట్లు, మంచినీటి సరఫరా, తిరిగి వెళ్లేటప్పుడు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా... అసౌకర్యం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం భారీ ఎత్తున ఏర్పాట్లు చేసింది. ఇక ఉమ్మడి కర్నూలు జిల్లాల నుంచి భారీ ఎత్తున ప్రజలు ఈ సభకు వస్తారని అంచనా. లక్షలాది సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున దానికి తగ్గ ఏర్పాట్లు, బందోబస్తు చేపట్టారు. సభకు వచ్చే వారికి ప్రయాణ సౌకర్యం కల్పించారు. అలాగే భారీ బందోబస్తు చేశారు. సుమారు 1800 మంది బలగాలతో ప్రధాని సభకు బందోబస్తు పెడుతున్నారు. ఇక ట్రాఫిక్ జాంలు కాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్లు పెట్టారు.

# నవంబరు నుంచి క్షేత్రస్థాయిలో తనిఖీలు

- ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నాం
- పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తాం
- ఆర్టీజీఎస్, ప్రభుత్వ సేవల్లో సంతృప్త స్థాయిపై సమీక్షలో సీఎం చంద్రబాబు




**అమరావతి, అక్టోబరు 15 (వార్తాప్రభ) :** ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు, కార్యక్రమాల అమలు తీరు తెలుసుకునేందుకు నవంబరు నెల నుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రతీ పౌరుడికీ సంక్షేమ ఫలాలు ఎలా అందుతున్నాయో అనే అంశాన్ని తనిఖీ చేస్తానని సీఎం అన్నారు. బుధవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో ప్రభుత్వ సేవల్లో సంతృప్త స్థాయి సహా రియల్ టైమ్ గవర్నెన్స్ పనితీరుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నామని.. పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతనెల 22వ తేదీ నుంచి నిర్వహిస్తున్న సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజలకు కలిగిన ప్రయోజనాలు, లబ్ధి తదితర అంశాలపై ప్రజల నుంచి సేకరించిన ఫీడ్ బ్యాక్ వివరాలను సీఎం పరిశీలించారు. నిత్యావసరాలు, ఇతర ఉత్పత్తులపై పన్నులు తగ్గిన అంశంపై గిరిజన ప్రాంతాల్లో మరింత అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. దీపావళి పండుగ తర్వాత కూడా సూపర్ జీఎస్టీ ద్వారా పన్నుల తగ్గింపు, తద్వారా ధరలు తగ్గిన అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల కలిగే లబ్ధిని స్లైడ్స్ ద్వారా సినిమా థియేటర్లలో ప్రదర్శించాలని సీఎం సూచించారు.

**వన్ గవర్నమెంట్ - వన్ సిటిజన్ విధానంతో ప్రభుత్వ సేవలు..** వివిధ శాఖలు అందించే ప్రభుత్వ సేవలపై టెక్నాలజీ డేటా ఆడిటింగ్ ద్వారా సంతృప్త స్థాయిని అంచనా వేస్తామని సీఎం స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలకు అధికారులు ఇచ్చే సమాచారానికి పొంతన ఉండాలని సీఎం అన్నారు. సామాన్యుడికి మెరుగైన సేవలు అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. వన్ గవర్నమెంట్ వన్ సిటిజన్ అన్న విధానంతో సమర్ధవంతంగా ప్రజలకు సేవలందిస్తామని అన్నారు. దీనిపై నవంబరు మొదటి వారంలో మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్ల పనితీరును మదింపు చేస్తామని సీఎం అన్నారు. ఇన్సిడెంట్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా వేర్వేరు ఘటనల్ని సమన్వయంతో పర్యవేక్షించటంతో పాటు త్వరితగతిన బాధితులకు స్వాంతన కలిగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఈ అంశాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ చలానాల పేరిట వాహనదారులను ఇబ్బందులు పెట్టవద్దని సీఎం సూచించారు.

# మంగళగిరిలో లక్ష్మీ గ్రూప్ ఆధ్వర్యంలో టాటా హిటాచీ డీలర్ షిప్ షోరూం, మెషిన్ కేర్ ఫెసిలిటీని ప్రారంభించిన మంత్రి నారా లోకేష్




**మంగళగిరి,అక్టోబరు 15 (వార్తాప్రభ) :** అన్ని రంగాల్లో ఏపీ నెం.గా ఉండాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, దేశంలోనే మంగళగిరిని అభివృద్ధి పథాన నిలుపుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి బైపాస్ ఆత్మకూరులో లక్ష్మీ గ్రూప్ ఆధ్వర్యంలో శ్రీ ధనలక్ష్మి ఆటో ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ నూతనంగా ఏర్పాటుచేసిన టాటా హిటాచీ డీలర్ షిప్ షోరూం, మెషిన్ కేర్ ఫెసిలిటీని రిబ్బన్ కట్ చేసి మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఇక్కడకు వస్తుంటే రోడ్డుపైన ఒక ఎక్స్ కవేటర్ పెట్టారు. అది చూసినప్పుడు నాకు 2019-24 మధ్య రోజులు గుర్తుకువచ్చాయి. గత ప్రభుత్వంలో శుక్ర, శనివారాలు వస్తే ఈ బుల్డోజర్ ను ఎవరో ఒకరి ఇంటికి పంపేవారు. ఎవరో ఒకరిని ఇబ్బంది పెట్టాలని గత ప్రభుత్వం ప్రయత్నించింది. ప్రజా ప్రభుత్వంలో మాత్రం ఎక్స కవేటర్స్ ను అభివృద్ధి కోసం, అమరావతి పనులు, రోడ్లు అభివృద్ధి చేసేందుకు ఉపయోగిస్తోంది. మంగళగిరి అమరావతికి ముఖద్వారం. అమరావతిలో పనులు చేసే వారు మంగళగిరిలోనే ఉండాలి. సోషల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఎకో సిస్టమ్ మంగళగిరిలోనే ఇప్పుడు సిద్ధంగా ఉంది. 2019 ఎన్నికల్లో 21 రోజుల ముందు మంగళగిరికి వచ్చా. మీ సమస్యలను నేను అర్థం చేసుకోలేకపోయా, నేనెంటో మీకు తెలియదు. 5300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఐదేళ్లపాటు మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలు తెలుసుకున్నా. ప్రభుత్వం కంటే మెరుగైన సేవా కార్యక్రమాలను ఆనాడు నేను చేశాను.

# మేఘా కృష్ణారెడ్డి మాతృమూర్తి విజయలక్ష్మికి ఘననివాళులు

- నివాళులు అర్పించిన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్, తెలంగాణ సి ఎం రేవంత్ రెడ్డి,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు , సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వీ రమణ
- కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, భూపతిరాజు శ్రీనివాసవర్మ, బండి సంజయ్, బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సినీ నటులు చిరంజీవి, వెంకటేష్ తదితరులు







**హైదరాబాద్,అక్టోబరు 15 (వార్తాప్రభ) :** మేఘా కృష్ణారెడ్డి మాతృమూర్తి పురిటిపాటి విజయలక్ష్మికి ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ , తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, వివిధ రంగాలకు చెందిన అధికార, అనధికార ప్రముఖులు మేఘా సంస్థ అధికారులు, సిబ్బంది బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. సానుభూతి తెలిపారు. ఎం ఈ ఐ ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ పీవీ కృష్ణారెడ్డి మాతృమూర్తి పీ విజయలక్ష్మి ఈ నెల ఐదో తేదీన తుదిశ్వాస విడిచారు. విజయలక్ష్మి సంస్మరణ కార్యక్రమం బుధవారం హైదరాబాద్ లోని హైటెక్స్ లో జరిగింది. తొలుత భర్త పీ వీరారెడ్డి, కుమారులు ఎం ఈ ఐ ఎల్ ఎం డీ పీవీ కృష్ణా రెడ్డి, ఎం ఈ ఐ ఎల్ సీఈఓ పీవీ సుబ్బారెడ్డి, కుమార్తె ప్రసన్న, సోదరుడు , ఎం ఈ ఐ ఎల్ చైర్మన్ పీపీ రెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యులు హైటెక్స్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై విజయలక్ష్మి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, భూపతిరాజు శ్రీనివాసవర్మ, బండి సంజయ్, మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, సుప్రీమ్ కోర్ట్ మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ ఉప సభాపతి ఆర్ రఘురామకృష్ణంరాజు, తెలంగాణ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహమ్మద్ అలీ షబ్బీర్ , ఎంపీలు సీఎం రమేష్,కే రఘువీర్ రెడ్డి, డి కె అరుణ, తెలంగాణ రాష్ట్రసమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారకరామారావు, ఎం ఎల్ ఏ లు టి హరీష్ రావు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తలసాని శ్రీనివాసయాదవ్ , సినీ నటులు కొణిదెల చిరంజీవి, దగ్గుబాటి వెంకటేష్, మాజీ ఎం పీ లు కేవీపీ రామచంద్ర రావు , ఏపీ జితేందర్ రెడ్డి, మధుయాష్కీ గౌడ్, తెలంగాణ హోమ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి సి వీ ఆనంద్, సినీ నిర్మాత దగ్గుబాటి సురేష్, ఏబీఎన్ ఆంధ్ర జ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ, మై హోమ్ గ్రూప్ సంస్థల చైర్మన్ జూపల్లి రామేశ్వర రావు, వై ఎస్ ఆర్ సీపీ నేత బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, టీడీపీ నేత జేసీ పవన్ రెడ్డి తదితర ప్రముఖులు విజయలక్ష్మికి నివాళులు అర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మేఘా ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది కూడా నివాళులు అర్పించారు.

# పెట్టుబడులకు స్వర్గధామిగా మారిన స్వర్ణాంధ్రప్రదేశ్...

## -టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్..



**అమరావతి,అక్టోబరు 15 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పెట్టుబడులకు బిందువుగా ఏపీ మారిందని విశాఖపట్నంలో. గూగుల్ టిసిఎస్ కాగ్నిజెంట్ గూగుల్ వంటి ప్రముఖ సంస్థల రాకతో రాష్ట్రం దేశంలోనే ఐటీ, డేటా సెంటర్ ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో గణనీయంగా వెలుగొందుతోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార పాతర్ల రమేష్ తెలిపారు. అమరావతిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగుల కల్పన దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 14 నెలల్లోనే రాష్ట్రానికి రూ.10.06,799 కోట్ల పెట్టబడులను ఆకర్షించటంతో పాటు 9 లక్షల ఉద్యోగ అవకాశాలు లభించాయని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన ప్రోత్సాహక ప్యాకేజీలు ఫ్రెండ్లీ పాలసీలు ద్వారా పారిశ్రామిక వృద్ధిలో గణనీయమైన పురోగతి సాధించిందని. ముఖ్యంగా, పరిశ్రమాలకు భూమిని తక్కువ ధరవి కేటాయించడం పన్ను మినహాయింపులు, డీకార్బనైజేషన్ సబ్సిడీ వంటి విధానాలతో పరిశ్రమలు కొత్తగా రావడాన్ని ప్రోత్సహించిందని. సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థలో మరింత వేగవంతం చేసి ఎలక్ట్రానిక్ విధానంలో అనుమతులు ఇస్తుందని ఆయన తెలిపారు పోర్టులు ఎయిర్ పోర్టులు రోడ్లు లాజిస్టిక్స్ హెడ్స్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుందని ఆయన తెలిపారు ఐటి, ఎలక్ట్రానిక్స్ గ్రీన్ ఎనర్జీ ఎనర్జీ, ఫార్మా టెక్స్ టైల్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులు రాబట్టేందుకు పలు రకాల పాలసీలను ప్రకటించిందని ఆయన తెలిపారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా పరిశ్రమలకు తగిన మానవ వనరులు అందజేయడం కోసం కాలేజీలలోనే విద్యార్థుల్లో స్కిల్ ను పెంచేందుకు ట్రైనింగ్ ఇస్తుందని ఆయన తెలిపారు. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా రాజధాని అమరావతితో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాలను సమాంతరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని,అందులో భాగంగా విశాఖను ఏఐ ఐటీ హబ్ గా మార్చేందుకు కృషి చేస్తుందని ఆయన తెలిపారు అంతపెద్ద డేటా సెంటర్ ను గూగుల్ సంస్థ రూ 1.33 లక్షల కోట్ల పెట్టుబడితో ఏఐ సిటీని ఏర్పాటు చేయనుందని ఆయన తెలిపారు టాటా కాన్సల్టెన్సీ సర్వీసెస్ టిసిఎస్ 21 ఎకరాల్లో ఏర్పాటు కానుందని 14 వందల కోట్ల పెట్టుబడితో సుమారు 14వేల మందికి ప్రత్యక్ష ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుని ముందుడుగు వేసిందని ఆయన తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీ కాగ్నిజెంట్ సంస్థ కూడా 21.31 ఎకరాల్లో డేటా సెంటర్లను ఏర్పాటు చేయనుందని రూ 1.583 కోట్ల పెట్టుబడితో ప్రత్యక్షంగా 8000 మందికి ఈ సంవత్సరం ఉద్యోగాలు ఇస్తుందని ఈ రెండు సంస్థలు భూమిని కేవలం ఎకరా 99 పైసలు చొప్పున ప్రభుత్వం కేటాయించిందని ఆయన తెలిపారు. ప్రపంచ టిక్ దిగ్గఏర్పాటు 14 కోట్ల పెట్టుబడితో 14 ప్రత్యక్ష ఉద్యోగాల కల 21.31 ఎకరాల్లో డేటా సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. రూ 1583 కోట్ల పెట్టుబడితో ప్రత్యక్షంగా 8 వేల మందికి ఈ సంస్థ ఉద్యోగాలు ఇవ్వనున్నదని ఈ రెండు సంస్థలకు భూమిని కేవలం ఎకరా రూ. 99 పైసలు చొప్పున ప్రభుత్వం కేటాయించిందని ఆయన తెలిపారు. ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ సంస్థ దక్షిణ ఆసియాలోనే అతిపెద్ద 1గిగా వాట్ డేటా సెంటర్ రూ 53 వేల కోట్లతో 25 వేల మంది కి ఉపాధి కల్పనకు ముందుకోచ్చిందని దీనిని అధికారం గానే కేంద్ర ప్రభుత్వ సంస్థ ఇన్సెప్ట్ ఇండియా ఎక్స్ ప్రకటించిందని ఆయన తెలిపారు ప్రకటించిందని ఆయన తెలిపారు రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ పెట్టుబడులకు కేంద్రం బిందువుగా రాష్ట్రాన్ని మార్చడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని ఆయన కొనియాడారు మైక్రోసాఫ్ట్ చైర్మన్ బిల్ గేట్స్ మిట్టల్ గ్రూప్ టిసిఎస్ చైర్మన్ చంద్రశేఖరన్ వంటి టెక్ దిగ్గజ నేతలతో చంద్రబాబు సమావేశాలు నిర్వహించారని ఆయన తెలిపారు దావోస్ లో పర్యటించి రాష్ట్రములో పరిశ్రమలు స్థాపనకు ఉన్న అపార వనరులను అనుకూలతను పారిశ్రామికవేత్తలకు వివరించారని, చంద్రబాబు లోకేష్ ల పర్యటనల వల్ల రాష్టానికి పెట్టుబడులు రావడంతో దోహదపడ్డాయి ఆయన తెలిపారు.

# ఎడిటోరియల్

## పల్లె పండుగ-2.0కు పవన్ రెడీ.. ఎప్పటి నుంచంటే!

జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పల్లెపండుగ కార్యక్రమం 2.0కు రెడీ అవుతున్నారు. గత ఏడాది ఒకే సారి వెయ్యికి పైగా గ్రామాల్లో పల్లెపండుగ పేరుతో అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టారు. ఇది అప్పట్లో గిన్నీస్ రికార్డు కూడా సృష్టించింది. పల్లెల్లో పారిశుద్ధ్యం నుంచి రహదారుల నిర్మాణం, విద్యుత్ కనెక్షన్లు, మరుగు దొడ్ల నిర్మాణం, పశువుల కొట్టాలు.. ఇలా అనేక రూపాల్లో పల్లెల్లో వెలుగులు నింపే కార్యక్రమానికి పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టారు. స్వయంగా ఆయన పంచాయతీ రాజ్ మంత్రిగా కూడా ఉన్న విషయం తెలిసిందే.కేంద్రం నుంచి పంచాయతీలకు అందుతున్న ఆర్థిక సంఘం నిధులను నేరుగా గ్రామాలకే పంపిణీ చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా పల్లెపండుగ -2.0ను త్వరలోనే ప్రారంభించాలని నిర్ణయించారు. వచ్చే నెల చివరిలో దీనికి ముహూర్తం ఖరారు చేయనున్నారు., ఆయా కార్యక్రమాల్లో పవన్ కల్యాణ్ సహా జనసేన నాయకులు, కూటమి పార్టీల నేతలు కూడా పాల్గొంటారు. ఇప్పటికే జరిగిన పనులు, భవిష్యత్తులో చేయాల్సిన పనులపై తాజాగా పవన్ కల్యాణ్ సమీక్షించారు. పల్లె పండగ విజయం తాలూకు స్ఫూర్తిని కొనసాగించేలా పల్లె పండగ 2.0 ప్రణాళికలు ఉండాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు.రాష్ట్రంలో గ్రామీణ ముఖచిత్రం సంపూర్ణంగా మారేలా %-%పల్లెపండుగ -2.0%-% ప్రణాళికలు ఉండాలని పవన్ కల్యాణ్ తెలిపారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో పల్లె పండగ 2.0పై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి సమస్యలను మనదిగా భావించి స్పందిస్తే.. గ్రామీణుల మనసులో చోటు సంపాయించుకునేందుకు అవకాశం ఉంటుందని పవన్ కల్యాణ్ తెలిపారు. వచ్చే ఏడాది స్థానిక సంస్థలకు ఎన్నికలు కూడా జరగనున్న నేపథ్యంలో పల్లెపండుగ -2.0 ద్వారా గ్రామీణులకు మరింత చేరువ కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు.. పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా భాగస్వామ్యం కావాలని సూచించారు.

## ప్రతి విద్యార్థికి ఆదర్శం ఏపీజే అబ్దుల్ కలాం



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 15(వార్తా ప్రభ ప్రతినిధి):** భారతదేశం గర్వించదగ్గ మహా మనిషి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేశారు. కాచవరం పాఠశాలలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉర్దూ ఉపాధ్యాయుడు మొహమ్మద్ ఇర్ఫాన్ పాషా మాట్లాడుతూ.. భారతరత్న, మాజీ రాష్ట్రపతి, భారతదేశం గర్వించేదగ్గ గొప్ప శాస్త్రవేత్త, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అవుల్ ఫకీర్ జైనులాబీదిన్ అబ్దుల్ కలాం అని విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేశారు. విజయం సాధించడానికి పేదరికం అడ్డంకి కాదు ప్రపంచానికి చాటిన మహనీయుడు అని, తమిళనాడు ముస్లిం కుటుంబంలో జన్మించి దేశానికి రాష్ట్రపతిగా ఎదిగారని తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు భవాని మాట్లాడుతూ భారతదేశంలోని ప్రతి ఒక్క విద్యార్థి వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.

## కాదనలేని నిజాలు



ఉదయించే సూర్యుని
ఆపుట సాధ్యమేనా!
సముద్రంలో నీటిని
ఖాళీ చేయగలమా!
గుబాళించే పూవుల
పరిమళాన్ని వ్యాప్తి
చెందకుండా కాస్త
ప్రయత్నించగలమా!
తలపైన వెంట్రుకలను
నింగిలోని తారలను
లెక్కింప సులభమా!
ఇల ఇసుక రేణువులను
మానవ మేధస్సుకు
మించినవి సృష్టిలో
తెలియని రహస్యాలు
ఎన్నో కలవు కలవు
నాకంటే జ్ఞానము
ఎవ్వరికీ లేదని
విర్రవీగే మనిషీ!
ఇకనైనా తగ్గవా!
దైవాన్ని ఎవరూ
మోసం చేయలేరు
ఎదురించి క్షణమైనా
సత్యమే మనలేరు
ఆభరణము వినయము
ఎదిగేందుకు మూలము
నిప్పు కణిక గర్వము
చేయునోయి భస్మము

**గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,సెల్:9966414580.

## పశ్చిమ వైసిపి కార్యాలయంలో ఘనంగా డా ఎపి జె అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు

- జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు
- అబ్దుల్ కలామ్ చిత్రపటానికి ఘన నివాళులర్పించిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక బ్రహ్మణ వీధిలోని వైసిపి విజయవాడ పశ్చిమ వైసిపి కార్యాలయం లో బుధవారం ఎన్టీఆర్ జిల్లా వైసిపి మైనారిటీ అధ్యక్షులు షేక్ మస్తాన్, పశ్చిమ వైసిపి మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ అన్వర్ ల ఆధ్వర్యంలో డాక్టర్ ఎపి జె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలలో మాజీ మంత్రివర్యులు, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని అబ్దుల్ కలాం చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ క్షిపణి శాస్త్రవేతగా, భారత రాష్ట్రపతిగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం భారత దేశానికీ అనేక సేవలందించారని అయన సేవలు మరువలేనివని కొనియాడారు. యువత అందరు అబ్దుల్ కలాం ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్రపతి పదవికే వన్నె తీసుకువచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో పశ్చిమ వైసిపి కార్పొరేటర్లు రెహమాతున్నీసా, ఇర్ఫాన్, పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గూగుల్ రాకతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి.

**విలేకరుల సమావేశంలో నగరాల వెల్ఫేర్ , డెవోలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్స్.**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశంలోనే 15 బిలియన్ డాలర్ల ఎఫ్ డి ఐ ను సాధించడం ఆంధ్రప్రదేశ్ ఇదే తొలిసారని సీనియర్ తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణ మాటలకే పరిమితం చేయకుండా శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకూ ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వం దే నని, ప్రపంచంలో నే అమెరికా తరువాత అతి పెద్ద దేశంలో నే "ఏ ఐ" హబ్ ను గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖ లో ఏర్పాటు చేయబోతుందని ఈ డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడం తో పాటు వ్యవసాయం,వైద్యం, మరియు విద్యా రంగాలు మరింత మెరుగుపడతాయని తెదేపా నాయకులు వివరించారు.12 నెలల పాటు శ్రమించి నేషనల్ పాలసీ లో కూడా మార్పులు చేయించి రెండు లక్షల మంది యువత కు ఉపాధి కల్పించాలనే సంకల్పం తో ఒక వైపు ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు ,మరోవైపు ఐ.టీ. మంత్రి నారా లోకేష్ ,అహర్నిశలు శ్రమించి ప్రపంచం ప్రసిద్ధి గాంచిన కంపెనీ లను, రాష్ట్రానికి తీసుకువస్తున్నారని నగరాల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ళ.తిరుమలేష్డైరెక్టర్స్ సుకాసి కిరణ్ కుమార్ బెవర సాయి సుధాకర్ ఈ విలేకరుల సమావేశం లో తెలిపారు.

## యువతకు ఆదర్శం, అబ్దుల్ కలాం ప్రస్థానం

**అబ్దుల్ కలాం జయంతి వేడుకల్లో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారతరత్న,మాజీ రాష్ట్రపతి, ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ , మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య కూటమి నేతలతో కలిసి అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు .ఈ సందర్భంగా అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తిని ఇస్తుందన్నారు, జీవితంలో పట్టుదల కృషి ఉంటే విజయాలు సాధించడం కష్టం కాదని ఆయన నిరూపించారన్నారు. అబ్దుల్ కలాం దేశానికి ఆదర్శమని ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆశయ సాధనకు కృషి చేయాలని అడ్డూరి శ్రీరామ్ సూచించారు.. అనంతరం పలు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు నోట్ పుస్తకాలను మరియు వికలాంగురాలుకి చంక కర్రలు ఉచితంగా అందించారు..ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ , మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, ఊర్మిళ నగర్ మండల అధ్యక్షులు పగడాల కృష్ణ, టీడీపీ సీనియర్ నాయకులు మైలవరపు కృష్ణ, బెన్నా భక్తుల సోమేశ్వరరావు , దుర్భేసుల హుస్సేన్ , బీ ఎస్ కే పట్నాయక్, అవ్వారు బుల్లబ్బాయి, కందుల సుబ్రహ్మణ్యేశ్వరరావు, మోరబోయిన రాంబాబు, దొడ్ల రాజా, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు ఎన్డీఏ కార్యాలయ సిబ్బంది చింతా సృజన్ ( బాబీ) పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

- ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్,
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారతరత్న, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులందరూ పనిచేయాలని ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ అన్నారు. అబ్దుల్ కలాం జయంతి వేడుకలు కబేళా ప్రభుత్వ జూనియర్ కళాశాల లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఊర్మిళా నగర్ బీజేపీ మండల అధ్యక్షులు పగడాల కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన అబ్దుల్ కలాం జయంతి వేడుకల్లో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, బీజేపీ అధికార ప్రతినిధి షేక్ బాజీ ముఖ్య అతిథులుగా పాల్గొని అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించి పేదరికాన్ని తన పట్టుదల, దీక్షతో జయించిన వ్యక్తి అబ్దుల్ కలాం అని కొనియాడారు . చిన్నతనంలో కన్న కలలను సహకారం చేసుకోవడానికి అహర్నిశలు కష్టపడి తన భవిష్యత్తును అందరికీ ఆదర్శప్రాయంగా మార్చి చూపించిన గొప్ప దార్శినీకుడని అన్నారు . ఇంజనీర్ గా శాస్త్రవేత్తగా, భారతదేశం గర్వించే గొప్ప కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని రక్షణ వ్యవస్థ కు ఆధునిక శాస్త్ర సాంకేతికతను అందించి మిస్సైల్ మాన్ గా పేరు తెచ్చుకున్న మహా మనిషి అబ్దుల్ కలాం అని అలాంటి మనిషి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత, విద్యార్థులు పనిచేయాలన్నారు. బీజేపీ అధికార ప్రతినిధి షేక్ బాజీ మాట్లాడుతూ తమిళనాడు రామేశ్వరంలో ఎక్కడో మారుమూల కుటుంబంలో జన్మించిన ఆయన చదువు, తెలివితేటలు , మేధస్సు అంతకుమించి దేశభక్తి సహాయంతో ఉన్నత స్థితికి ఎదిగారని గుర్తు చేశారు రాష్ట్రపతి గా భారతదేశానికి ఎనలేని సేవలు అందించారని ఆయన జ్ఞాపకార్థం భారతరత్న ఇచ్చి సత్కరించారని తెలిపారు. భారతదేశంలోని యువత తో పాటు ప్రపంచంలోని విద్యార్థులందరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం అబ్దుల్ కలాం జయంతి వేడుకలు సందర్భంగా విద్యార్థులకు ఎస్సే రైటింగ్ కాంపిటీషన్స్ నిర్వహించారు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అడ్డూరి శ్రీరామ్, షేక్ బాజీ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఊర్మిళ నగర్ మండల అధ్యక్షులు పగడాల కృష్ణ, దుర్గమ్మ గుడి పాలక మండలి సభ్యులు అవ్వారు బుల్లబ్బాయి, డాక్టర్ శ్రీలక్ష్మి, బీజేపీ నేతలు భెన్నా భక్తుల సోమేశ్వరరావు, విశ్వేశ్వరరావు,కందుల సుబ్రహ్మణ్యేశ్వరరావు , దుర్భేసుల హుస్సేన్, షర్మిల ఖాతున్ , వెంకటేష్, కిషోర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ బీ వెంకట్, అధ్యాపకులు కృష్ణ కిషోర్ , నాగరాజు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మాగుంటకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆకుపాటి



**కనిగిరి అక్టోబర్ 15 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, పామూరు రెండవ ఎంపీటీసీ సభ్యులు, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ గురువారం ఒంగోలు పార్లమెంటు సభ్యులు మా గుంట శ్రీనివాసులు రెడ్డికి దుశ్శాలవతో సన్మానించి, మాగుంట శ్రీనివాసులు రెడ్డి చిత్రపటంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో మాగుంట కుటుంబానికి ఎనలేని పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని, పార్లమెంటు సభ్యులుగా ప్రకాశం జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా యువజన నాయకులు మా గుంట రాఘవరెడ్డి, ఇండ్ల నరసింహారావు, పుప్పాల రామమూర్తి, తదితరులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వం జిఎస్టి తగ్గింపు పై 51 వ,డివిజనులో అవగాహన కార్యక్రమం...







**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్ర ప్రభుత్వం ప్రజలపై ఆర్థిక భారం పడకుండా ఎన్నో రకాల వస్తువులపై జి ఎస్ టి తగ్గించిన దరిమిలా అస్సలు ఎవరెవరికి ఏ ఏ మేరకు లబ్ది పొందారో వివరించే బాధ్యతని ఎన్డీయే కూటమి ప్రభుత్వం భుజానికెత్తుకొని ప్రచారం చేస్తున్న విషయం తెల్సిందే. దానిలో భాగంగా రోజువారి ఉపయోగించే చాలా వస్తువులపై దేశవ్యాప్తంగా GST 0% లేదా 5% ఇప్పుడు ప్రధానంగా 2 పన్ను స్లాబులు మాత్రమే వర్తిస్తాయని షాపు యజమానులకు ప్రజలకు అవగాహన కార్యక్రమం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 51వ డివిజన్లో బుధవారం నిర్వహించారు. డివిజనులో 135. 185. 183 157. నాలుగు పోలింగ్ బూత్ లలో ఉన్నటువంటి షాపు యజమానులకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నగరాల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సుకాశి కిరణ్ కుమార్. డివిజన్ అధ్యక్షులు కుంచం దుర్గారావు.. ప్రధాన కార్యదర్శి బెవర రవికుమార్. యూనిట్ ఇంచార్జ్ ఈది నాగేశ్వరరావు.. రాయన చిన్నా.. పొట్నూరి శేషు. కిలిమి నాగరాజు. గాబు నూకరాజు.. గూడెల మాధవ.. సోమేశ్వర రావు. మరియు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ విజయవాడ విజయవంతం బాటలో స్వచ్ఛ సంకల్పం




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు స్వచ్ఛ విజయవాడలో భాగంగా జమ్మి చెట్టు, మొగల్రాజపురం వద్ద ఉన్న విఎంసి ప్రత్యేక మోడల్ ప్రాథమిక పాఠశాల గోడలపై మొక్కలు నాటడం, రెడ్యూస్ రీ యూస్, రీసైకిల్, నీటిని, విద్యుత్ను వృధా చేయకూడదు అని విద్యార్థులకు అవగాహన కల్పించే చిత్రాలతో గోడలను సుందరంగా మార్చారు. పాఠశాల బయట ఉన్న ప్రదేశంలో మొక్కలను నాటి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించారు విజయవాడ నగరపాలక సంస్థ సిబ్బంది.

## వ్యాపారుల ఆక్రమణలపై విరుచుకు పడిన వన్ ట్రాఫిక్ పోలీసులు

**చక చకా సర్దేసుకొన్న బాహుబలి సెట్టింగులు మించిన ఆక్రమణలు**
**సకాలంలో సర్దుకోలేని వ్యాపారులు లబోదిబోమంటూ గగ్గోలు**

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నిన్నా మొన్నటి వరకు దసరా ఉత్సవాలు,విజయవాడ ఉత్సవ్ హడావిడితో ట్రాఫిక్ సమస్యలకు పక్కన పెట్టినట్లు ఉన్న వన్ ట్రాఫిక్ పోలీసులు బుధవారం మబ్బుల్లేని వానలా...ఉరుములు లేని పిడుగుల్లా వన్ ట్రాఫిక్ పోలీసులు బుధవారం బజారుల్లో విరుచుకు పడ్డారు. అప్పటివరకు బాహుబలి సినిమా షూటింగ్ సెట్టింగులు తలతన్నేలా ఒకరిని మించి మరొకరు దారులు మూసుకుపోయేలా వ్యాపారాల సరుకులు, సామాగ్రి రోడ్డుపై పెట్టిన వ్యాపారులు ఉలిక్కిపడి సరుకులు సర్దుకొన్నారు. పోలీసులు మాత్రం దొరికింది దొరికినట్టు సరుకులు, వస్తువులు ఆటోల్లో ట్రాఫిక్ పోలీసు స్టేషనికి తరలించారు.ఎన్టీఆర్ డిస్టిక్ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఉత్తర్వుల మేరకు క్రైమ్ డిసిపి/ట్రాఫిక్ ఇంచార్జ్ ,డాక్టర్ కె తిరుమలేశ్వర రెడ్డి ఆదేశాల ప్రకారం వన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్రరావు సూచన మేరకు బ్రాహ్మిన్ వీధి, శివాలయం స్ట్రీట్ లో ఉన్న వివిధ రకాలైన దుకాణదారులు వారి సామాగ్రిని రోడ్డుపై అడ్డదిడ్డంగా పెట్టి వ్యాపారం చేస్తున్నందున, వారి యొక్క షాపు ఎదురుగా ద్విచక్ర వాహనాలను నిలుపుదల చేరుస్తున్నందున శివాలయం వీధి నందు నడుస్తున్న పాదచారులకు ఆటంకం, మరియు రద్దీ ఎక్కువ ఉండటం వలన పాత శివాలయం వీధి నందు, రథం సెంటర్ నుండి వినాయక టెంపుల్ వరకు గల కెనాల్ రోడ్డు నందు ట్రాఫిక్ కి, పాదచారులు కు అంతరాయం కలిగిస్తున్న షాపు లపై ఈరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షాపులు ముందు పెట్టిన వివిధ రకాల వస్తువులను తొలగించడం అయినది.అలాగే ద్విచక్ర వాహనాలను పోలీస్ స్టేషన్ కి తరలించడమైనది. అక్కడ వ్యాపారం నిర్వహిస్తున్న వివిధ రకాలైన షాపుల యజమానులను పిలిపించి పాదచారులకు, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వ్యాపారం నిర్వహించాలని, లేనియెడల చర్యలు తీవ్రంగా ఉంటాయని కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వన్ ట్రాఫిక్ సెక్టర్ వన్ సీఐ ఉమామహేశ్వర రావు , ఎస్సై శ్రీధర్ , మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# నకిలీ మద్యం వ్యవహారంలో దొంగే దొంగని అరిచిన చందంగా టిడిపి ప్రభుత్వం తీరు !

**మాజీ చైర్మెన్,జిల్లా వక్ఫ్ బోర్డు**
**వైసిపి సీనియర్ నాయకులు. షేక్ గౌస్ మొహిద్దీన్**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**టీడీపీ పెద్దల అండదండలతో ఆ పార్టీ నాయకుడు అద్దేపల్లి జనార్ధనరావు ఒక పరిశ్రమలా పెద్దఎత్తున తయారు చేసిన నకిలీ మద్యం వ్యవహారంలో కుట్రపూరితంగా వైసిపి నాయకుడు,మాజీ మంత్రి జోగి రమేష్ పేరును ఇరికించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోందని జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ ఛైర్మెన్,వైసిపి సీనియర్ నాయకులు షేక్ గౌస్ మొహిద్దీన్ విమర్శించారు.వించిపేటలోని తన కార్యాలయంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో గౌస్ మొహిద్దీన్ మాట్లాడుతూ ఈ ఏడాదిన్నర టిడిపి పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా వైన్ షాపులు,బార్లు విస్తృతంగా నడుస్తున్న బెల్టు షాపుల ద్వారా కల్తీ మద్యాన్ని అమ్మి వేలాది కోట్లు సొమ్ము చేసుకున్న టిడిపి పెద్దలు తమ వ్యవహారం బయటపడి ప్రజలనుండి పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమయ్యేసరికి దొంగే దొంగని అరిచిన చందంగా వైసిపి నేతలపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని దానిలో భాగంగానే మాజీ మంత్రి జోగి రమేష్ పేరును ఇందులోకి లాగుతున్నారని గౌస్ మొహిద్దీన్ అన్నారు.జ్యుడీషియల్ కస్టడీ లో ఉన్న నిందితుడు జనార్ధనరావు తో ఫోన్ సెల్ఫీవీడియో ద్వారా జోగి పేరు చెప్పించడం కుట్ర కాక మరేమిటని ప్రశ్నించారు? తంబళ్లపల్లె టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డి పార్టనర్ అయిన జనార్ధన్ రావు దేశంలోనే అతి పెద్ద నకిలీ మద్యం కుంభకోణం చేశాడని దీనిపై వైసిపి సీబీఐ విచారణ కోరుతుంటే రాష్ట్ర ప్రభుత్వం సిట్ విచారణ వెయ్యడమేమిటని గౌస్ మొహిద్దీన్ ప్రశ్నించారు? గతంలో చంద్రబాబు ఇంటికి ప్రశ్నించడానికి వెళ్లాడని జోగి రమేష్ పై కత్తికట్టిన టీడీపీ పెద్దలు తాము చేసిన నకిలీ మద్యం కుంభకోణం లోకి జోగి రమేష్ పేరును లాగుతూ ఆయనను ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని,రిమాండ్ రిపోర్టు లో లేని జోగి పేరు ఇప్పుడు ఎలా వచ్చిందని ఇది దుర్మార్గమని గౌస్ మొహిద్దీన్ ఖండించారు.టిడిపి పెద్దల భరోసా తో దర్జాగా గన్నవరం ఎయిర్ పోర్ట్ నుండి బయటకు వచ్చిన జనార్ధనరావు ను అరెస్టు పేరుతో రాచ మర్యాదలు చేసి,నిందితుడి చేతికి ఫోన్ ఇచ్చి జోగి రమేష్ పేరు చెప్పిస్తూ చవుకబారు వీడియో చేశారని ఎద్దేవా చేశారు! నిజంగా సి ఎమ్ చంద్రబాబు కు చిత్త శుద్ధి ఉంటే నకిలీ మద్యం వ్యవహారంపై సిబిఐ విచారణ కోరాలని ఈ సందర్భంగా గౌస్ మొహిద్దీన్ డిమాండ్ చేశారు.మీరు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని,ఏడాదిన్నర టిడిపి పాలనలో విసిగిపోయిన ప్రజలు సరయిన సమయంలో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా గౌస్ మొహిద్దీన్ అన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం రూ.5 లక్షల ఆస్తి నష్టం



**కైకలూరు అక్టోబర్ 15 (వార్త ప్రభ)** కైకలూరు నియోజకవర్గంలోని కైకలూరు మండలం ఆచవరం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన నిన్న అర్ధరాత్రి చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే ఆ గ్రామానికి చెందిన బుర్ల రామస్వామి, ఆయన భార్య తులసమ్మ, ఇద్దరు కుమార్తెలు ఆ గుడిసెలో నివసిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి క్షణాల్లోనే ఇల్లు దగ్ధమైంది. ఇంట్లో ఉన్న రూ.60 వేల నగదు, రెండు కాసులు బంగారం, ఇంటిలోని సామాను మొత్తం,ఆధార్ కార్డులు, రేషన్ కార్డు వంటి ముఖ్య పత్రాలు పూర్తిగా కాలిపోయాయి.ఈ ఘటనతో కుటుంబం దిక్కులేని పరిస్థితిలో ఉంది. సమాచారం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన బుర్ల కిరణ్ కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేసి సాయం చేశారు. గ్రామ ప్రజలు, అధికారులు కలిసి బాధిత కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందించాలని కోరుతున్నారు.

## దీపావళి టపాసులకు తాత్కాలిక అనుమతి- ఆర్డీవో స్వాతి.



**మచిలీపట్నం అక్టోబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దీపావళి సందర్భంగా మందు గుండు సామాగ్రి టపాసులను అమ్ముకొనుటకుగాను తాత్కాలిక అనుమతి నిమిత్తం సంబంధిత అర్జీలను శుక్రవారం సాయంత్రం 5 గంటల లోపు సంబంధిత తహసీల్దార్ ఆఫీస్ నందు దరఖాస్తు చేసుకోవాలని బుధవారం మచిలీపట్నం డివిజనల్ అధికారి స్వాతి పేర్కొన్నారు. దరఖాస్తు దారుని అర్జీతోపాటు, ఆధార్ కార్డు నకళ్ళు, ఫోటో, జిఎస్టి సేల్స్ బిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జత పరచవలెను. ఒకరు ఒక దరఖాస్తు మాత్రమే పెట్టుకోవాలని ఆర్డీవో తెలిపారు. రెవెన్యూ డివిజనల్ అధికారి మచిలీపట్నం తహసిల్దార్ కార్యాలయం శనివారం మధ్యాహ్నం రెండు గంటల లోపు తహసిల్దార్ లు సంబంధిత రికార్డుతో నివేదిక పంపాలని సూచించారు. అక్టోబర్ 19 ,20 తేదీలు తాత్కాలిక షాప్ ల ఏర్పాటుకు లైసెన్సులు జారీ చేయబడతాయని తెలిపారు.

## సర్వజన ఆసుపత్రి అధికారులకు వినతి పత్రం అందించిన బీసీ సంఘం నాయకులు.



**మచిలీపట్నం అక్టోబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి):** మచిలీపట్నం సర్వజన ఆసుపత్రి ఎమ్మారై స్కానింగ్ విభాగంలో నగదు జమ చేయించుకునే విషయంలో రోగి రోగికి వ్యత్యాసం చూపించటం, రక్త సేకరణకు టోర్నీ కిట్లు వాడకపోవడం పై ఆసుపత్రి డిప్యూటీసూపరింటెండెంట్ భానుమూర్తి, ఆర్.ఎం.ఓ నిరంజన్ కు కృష్ణా జిల్లా బీ.సీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం సమస్యల నివారణకు బుధవారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆస్పత్రి ఎం.ఆర్.ఐ స్కానింగ్ విభాగం వద్ద స్కానింగ్ చేయించుకున్న రోగులు ఫిలిం కోసం కొంత నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. అయితే సంబంధిత స్కానింగ్ సిబ్బంది రోగి,రోగికి వ్యత్యాసం చూపిస్తూ ఎక్కువ, తక్కువలగా నగదును జమ చేయించుకోవడం, అందుకు సంబంధించిన రసీదును ఇవ్వకపోవడం జరుగుతుందని వివరించారు. కాబట్టి స్కానింగ్ విభాగం వద్ద రోగులకు తెలిసే విధంగా ధరల పట్టిక ఏర్పాటు, రసీదు అందచేయాలని కోరామన్నారు. అలాగే రక్త సేకరణ విభాగం వద్ద రోగులకు టోర్నీ కిట్ ను కట్టి రక్తం సేకరించటానికి బదులుగా సెలైన్ ట్రాన్స్ ఫ్యూజన్ సెట్ వాడటం జరుగుతుందన్నారు. దీనివలన రోగులు తీవ్రమైన నొప్పికి గురవుతున్నారని సుబ్రహ్మణ్యం తెలియజేశారు. పైన తెలిపిన సమస్యలను నివారించే దిశ గా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సూపర్ ఇంటెండెంట్, ఆర్.ఎం.ఓ కు వినతి పత్రం అందచేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చింతపట్ల నాని, నిక్కు రాధాకృష్ణ, పెద్ది బోయిన సాంబ, ఎం.రామరాజు, చేబోయిన కోటేశ్వరరావు, తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోని పెద్ద కంపెనీలు ఏపీ వైపు చూస్తున్నాయి

**కైకలూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ వీరమల్లు నరసింహారావు.**





**కైకలూరు అక్టోబర్ 10 (వార్తా ప్రభ)** కైకలూరు నియోజకవర్గం టిడిపి పార్టీ ఇన్‌చార్జ్ వీరమల్లు నరసింహారావు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కంపెనీలు ఆంధ్రప్రదేశ్ వైపు ఆసక్తిగా చూస్తున్నాయని అన్నారు.ఈరోజు కైకలూరు మండలం, కైకలూరు కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద టిడిపి పార్టీ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.వీరమల్లు నరసింహారావు మాట్లాడుతూ,ఏపీలో పరిశ్రమలను స్థాపించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోంది. ముఖ్యంగా గూగుల్ ఏఐ డేటా కంపెనీ వైజాగ్‌లో ప్రారంభం కావడం వలన రాష్ట్ర యువతకు సుమారు లక్ష ఉద్యోగాలు లభించనున్నాయి. ఇది ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుంది," అని పేర్కొన్నారు.అలాగే ఆయన తెలిపారు, "ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పిస్తోందని, రాబోయే రోజుల్లో మరిన్ని బహుళజాతి సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టనున్నాయి. ఏపీ అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తోందని, ఈ మార్పు తెలుగుదేశం పార్టీ కలల సాకారమని" అన్నారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, మాజీ జడ్పిటిసి బొమ్మనబోయిన విజయలక్ష్మి, టిడిపి మండల అధ్యక్షులు త్రినాధరాజు, టిడిపి నాయకులు పూలరాజీ , పోలవరపు లక్ష్మీరాణి, పైడిమర్రి మాల్యాద్రి,వీరబత్తిన సుధా, ఓగిరాల శ్రీకాంత్, కోట కోటిలింగం బాబు, ఎండి జాన్, ఎండి ఉస్మాన్, పడమట వాసు, సదర్ల సూరి టిడిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విశ్వనాధపల్లి రహదారిలో గుంతలు పూడ్చండి సారు..!



**కోడూరు, అక్టోబర్15 (వార్తా ప్రభ) :**కోడూరు నుంచి నరసింహపురం మీదుగా విశ్వనాధపల్లి వెళ్లే రహదారిలోని గుంతలు పూడ్చాలని ఆయా గ్రామాల వాసులు కోరుతున్నారు.కోడూరు సంత మార్కెట్ వద్ద,నరసింహపురం విశ్వనాధపల్లి గ్రామాల మధ్య రహదారి పూర్తిగా పాడైపోయిందన్నారు.వర్షం కురిస్తే ద్విచక్ర వాహనాలు పై కూడా మండల కేంద్రానికి రాలేక పోతున్నామని,సుమారు 5 కిలోమీటర్ల మేర తిరిగి మండల కేంద్రానికి రావాల్సి వస్తుందని తెలుపుతున్నారు.విద్యార్థులు, వృద్ధులు,సైతం గుంతలలో ప్రాయాణించ లేకున్నారని,కావున సంబంధిత అధికారులు స్పందించి రహదారి,నిర్మాణం(లేక) మరమ్మత్తులు చేపట్టాలని

# సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవటం అసాధ్యం

- గుగూల్ సంస్థ రాష్ట్రంలో నెలకొల్పటం ప్రపంచంలోని తెలుగువారందరూ గర్వించదగ్గ విషయం టిటిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా వెల్లడి
- ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో మీడియా సమావేశం
- సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు
- గుగూల్ డేటా సెంటర్ ఏర్పాటుతో లక్షమందికి పరోక్షంగా, ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు
- వైజాగ్ కి గుగూల్ డేటా సెంటర్ రావటానికి మంత్రి నారా లోకేష్ కీలకపాత్ర
- ప్రపంచంలోని పెద్ద కంపెనీలు ఎపీ వైపు చూస్తున్నాయనటానికి ఇదొక నిదర్శనం
- దోచుకోవాలి...దాచుకోవాలనేది గత వైసిపి ప్రభుత్వం లక్షణం
- రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవటానికి వైసిపి కుట్ర పూరిత చర్యలు
- కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం...సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రపంచంలోనే అతి పెద్ద సంస్థ అయిన గుగూల్ కంపెనీ అభివృద్ధి చెందిన దేశాల్లో కాకుండా డేటా సెంటర్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ను ఎంచుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ కృషే కారణమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా అన్నారు. వైజాగ్ లో లక్ష ముప్పై వేల కోట్ల రూపాయల పెట్టుబడితో గుగూల్ సంస్థ ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్ వల్ల దాదాపు లక్షమంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని నాగుల్ మీరా చెప్పారు.రాష్ట్రంలో గుగూల్ సంస్థ డేటా సెంటర్ నెలకొల్పేందుకు కృషి చేసిన సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపేందుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా బుధవారం గురునానక్ కాలనీ లోని ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి నారాలోకేష్ నాయకత్వంలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి దిశగా దూసుకుపోతుందన్నారు. అమెరికాలోనే అతి పెద్ద సంస్థ గుగూల్ ను రాష్ట్రానికి తీసుకురావటంలో ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ విషయం సీఎం చంద్రబాబే స్వయంగా చెప్పి మంత్రి నారా లోకేష్ ను ప్రశంసించారని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు సీఎంగా వుంటే ప్రపంచంలోని పెద్ద కంపెనీలన్నీ ఎపీ వైపు చూస్తాయనటానికి ఇదొక గొప్ప నిదర్శనమన్నారు. ప్రపంచం నలుమూలల ఐటీ రంగంతో పాటు ఇతర రంగాల్లో తెలుగు వారు రాణించటానికి ఆనాడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలే కారణమన్నారు. బెంగుళూర్, పుణే, చెన్నైకి పరిమితమైన ఐటి రంగాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి పరిచయం చేసిన నాయకుడు సీఎం చంద్రబాబు అంటూ కొనియాడారు. నేడు తెలంగాణ రాష్ట్రం కేవలం హైదరాబాద్ నగరం మీద ఆర్థికంగా ఆధారపడిన నేపథ్యం వుందంటే దానికి చంద్రబాబు విజన్ 2020 కారణమన్నారు. ఇక మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటంతో పాటు ఉద్యోగావకాశాలు కూడా రాష్ట్రంలోనే కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. వైజాగ్ ను ఒక ఐటీ హబ్ గా తయారు చేయాలనే సంకల్పంతో మంత్రి నారా లోకేష్ ముందుకు వెళుతున్నారని తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేస్తోందన్నారు. రాష్ట్రానికి ఇతర దేశాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి పెట్టుబడులు రావటానికి రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పాలన సాగించటం కారణమన్నారు. వైసిపి అప్పుడు ఇప్పుడు రాష్ట్రానికి పరిశ్రమలు రాకూడదని కోరుకుంటుందన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధిని ఆపటం అంటే సూర్యకాంతిని అరచేతితో ఆపినట్లేనన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసకరమైన పాలన సాగటంతోపాటు, రాష్ట్రానికి ఏ కంపెనీలు, పరిశ్రమలు రాకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. అంతే కాదు రాష్ట్రంలో వున్న అమర్ రాజా బ్యాటరీస్ కంపెనీని కూడా బయటికి పంపించే ప్రయత్నం చేశారన్నారు.వైసిపి ప్రభుత్వ హయంలో పెట్టుబడి పెట్టాలనుకున్న పరిశ్రమలు, కంపెనీల నుంచి ఏదో ఆశించటంతో వాళ్లు వెనక్కి వెళ్లిపోయిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజలు అవకాశం ఇచ్చినప్పుడు ఏ ప్రభుత్వమైనా ప్రజలకు మేలు కలిగేలా, రాష్ట్రానికి ఆర్థికంగా పరిపుష్టి ఇవ్వటానికి ప్రయత్నించాలన్నారు. కానీ వైసిపి ప్రభుత్వ పాలన రాష్ట్రంలో దోచుకోవాలి..దాచుకోవాలనే లక్షణంతో సాగిందని వివరించారు. వైసిపి దోపిడి పాలనతో రాష్ట్రానికి పది లక్షల కోట్లు అప్పు మిగలటంతో రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లోకి వెళ్లిందన్నారు. అయినా సీఎం చంద్రబాబు సంక్షేమ పథకాల అమల్లో ఎలాంటి జాప్యం చేయలేదని, సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశారన్నారు. అవినీతిలో కూరుకుపోయిన వైసిపి నేతలకు నైతికంగా మాట్లాడే హక్కు లేదన్నారు.. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవటానికి వైసిపి కుట్ర పూరిత చర్యలకు పాల్పడుతుందన్నారు. పేదలకు పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని అమ్ముకుని అడ్డంగా దొరికిన దొంగ పేర్ని నాని, ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం వ్యాపారానికి మాఫియా లీడర్ గా తయారైన జోగి రమేష్ లాంటి వైసిపి నేతలంతా నీతులు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా వుందన్నారు. వైసిపి ప్రభుత్వంలో వైసిపి నాయకులు లిక్కర్ స్కామ్ లో మూడు వేల ఐదు వందల కోట్లు వైసిపి నాయకులు దోచుకున్నారని గుర్తు చేశారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు..గుగూల్ లాంటిసంస్థతో పాటుగా రాబోయే రోజుల్లో అనేక సంస్థలు రాష్ట్రానికి రానున్నాయని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో , ప్రధాన మంత్రి మోదీ సహకారంతో రాష్ట్రం శరవేగంగా ముందుకు వెళ్లటం ఖాయమన్నారు.

## జనవాని జనసేన భరోసా కార్యక్రమంలో బండి రామకృష్ణ అర్జీలు స్వీకరణ.



**మచిలీపట్నం అక్టోబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జనవాణి జనసేన భరోసా కార్యక్రమంలో బుధవారం మంగళగిరి కార్యాలయంలో మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ ఉమ్మడి కృష్ణాజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారం కొరకు సంబంధిత అధికారులతో చరవాణిలో సంభాషించి బాధితుల సమస్యలు పరిష్కరించాలని కోరారు మచిలీపట్నం మండల, పట్టణ అధ్యక్షులు గళ్లాతిమోతి,గడ్డంరాజు ఏఎంసి వైస్ చైర్మన్ చిలంకుర్తి పిచ్చేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

**టిడిపి మండల ప్రధాన కార్యదర్శి హాజీ గౌస్**



**కనిగిరి అక్టోబర్ 15 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారతదేశపు 11వ మాజీ రాష్ట్రపతి, మహామనిషి, శాస్త్రవేత్త, మిస్సైల్ మాన్, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పామూరు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్ సారధ్యంలో గురువారం అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హాజీ గౌస్ మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇచ్చిన సందేశాత్మక వాటిని వివరిస్తూ కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అని చెప్పడమే కాదు తాను ఆచరించి జీవితాన్ని చరితార్థం చేసుకున్న మహనీయుడు, మాతృభూమి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహా మనిషి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని భారతదేశానికి అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయమని, ఈనాటి యువత అబ్దుల్ కలాం ను స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్ మొబీనా మౌలాలి, టిడిపి నాయకులు షేక్ ఫత్తు మస్తాన్, పులి నాయబ, కోడి గుంపల షేక్ నాయబ్ రసూల్, బూత్ ఇంచార్జ్ సలాం ఖాజా మొహిద్దిన్, రియల్ ఎస్టేట్ హుస్సేన్ ,దిల్ దార్, ఖాజా రహమతుల్లా, జీలాని తదితరులు ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం కు ఘనంగా జయంతి నివాళు లర్పించారు.

## ఊహించని హఠాత్పరిణామం అంటే ఇదేనేమో....!

**విచిత్ర పరిస్థితి లో లారీ డ్రైవర్ మృతి**





**జి.కొండూరు అక్టోబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి):**రెండు లారీల మధ్య తల ఇరుక్కొని అక్కడికక్కడే డ్రైవర్ మృతి చెందిన ఘటన ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, జి.కొండూరు గ్రామ పరిధిలోని ఇబ్రహీంపట్నం- చత్తీస్గఢ్ 30వ జాతీయ రహదారిపై బుధవారం ఉదయం చోటు చేసుకుంది.స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తమిళనాడులో ఒకే ఓనర్ కు చెందిన రెండు లారీలు చత్తీస్గఢ్ నుంచి అల్యూమినియం లోడుతో తమిళనాడు వెళుతున్నాయి.మండలంలోని వెలగలేరు మీదు గా విజయవాడ వెళ్లే క్రమంలో జి.కొండూరు బైపాస్ ఆత్కూరు క్రాస్ రోడ్డు వద్ద తమిళనాడుకే చెందిన లారీ డ్రైవర్ రాజావేలు సుభాష్ (45) లారీ ని మలుపు తిప్పుతూండగా ఒక్కసారిగా లారీ సెల్ఫ్ ఆగిపోయింది.డ్రైవర్ ఎంత ప్రయత్నించినా సెల్ఫ్ కాలేదు.దీంతో ఆ డ్రైవర్ రెండో లారీ డ్రైవర్ కి ఫోన్ చేసి సెల్ఫ్ ఆగిపోయిన విషయాన్ని తెలియజేశాడు.రెండో లారీ డ్రైవర్ వెనుక వైపు నుంచి ఆగిన లారీ ని నెట్టేందుకు సిద్దమయ్యాడు. రెండు లారీల మధ్యలో సపోర్ట్ గా ఓ ఇనుపరాడ్ ను పెట్టి నేడుతున్న క్రమంలో రాడ్ బెసికింది.అప్పటికే రెండు లారీల మధ్యలో ఉన్న డ్రైవర్ సుభాష్ తల ఇరుక్కుపోయి రక్తగాయం అయ్యింది. దీంతో డ్రైవర్ సుభాష్ అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. స్థానికుల సమాచారం మేరకు ఎస్ ఐ సతీష్ కుమార్ సిబ్బందితో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించారు.అనంతరం డ్రైవర్ వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.ఊహించని హఠాత్పరిణామం అంటే ఇదేనేమో...!అని స్థానికులు వాపోయారు.

## బాల్యవివాహాలు పై బాలికలకు అవగాహన



**చేజర్ల అక్టోబర్ 15 (వార్తాప్రభ)** నెల్లూరు జిల్లా చేజర్ల మండలంలోని నూతక్కి వారి కండ్రిగ గ్రామాల్లో ఉన్న హెస్కూలు నందు బుధవారం బాలికల దినోత్సవం సందర్భంగా రాష్ట్రీయ కౌమార ఆరోగ్య కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లందరికి బాల్య వివాహం వల్ల వచ్చే నష్టాలు గురించి అవగాహన కల్పించడం మరియు హెల్ప్ లైన్ నెంబర్లు గురించి పిల్లందరికి అవగాహనా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ అంగన్వాడీ కార్యకర్తలు ఐసిడిఎస్ చేజర్ల సెక్టర్ సూపర్వైజర్ ఎం.పద్మ పాల్గొన్నారు.

# జోగి రమేష్ ను తక్షణమే అరెస్ట్ చేయాలి

**కొండపల్లి పురపాలక చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు**



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 15(వార్తా ప్రభ ప్రతినిధి):** కల్తీ మద్యం కేసులో ప్రధాన ముద్దాయి గా ఉన్న అద్దేపల్లి జనార్ధన్ రావు స్వయంగా జోగి రమేష్ సూచనలతోనే ఇదంతా చేశానని చెప్పి వాట్సప్ సంభాషణలు కూడా బయటికి వస్తే నారా లోకేష్, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోసాని కోటేశ్వరరావు లకు ఆపాదిస్తూ నకిలీ సందేశాలు సృష్టిస్తూ, సోషల్ మీడియా గ్రూప్ లో పోస్ట్ చేస్తున్న చేస్తున్న జోగి రమేష్ ను జోగి రమేష్ అనుచరులను తక్షణమే అరెస్ట్ చేయాలని కొండపల్లి పురపాలక చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు అధికారులను కోరారు. కొండపల్లి మున్సిపాలిటీ తెలుగుదేశం కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెన్నుబోయిన మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖకు సమాచారం ఇచ్చి అధికారుల కంటే ముందే స్థావరాల వద్దకు చేరుకొని హడావుడి చేసినది నీవుకాదా జోగి రమేష్ అంటూ ప్రశ్నించారు. గత నెల అద్దేపల్లి జనార్ధన్ నీ ఇంటికి వచ్చి నీతో సంప్రదింపులు జరిపిన వన్నీ త్వరలోనే బయటకు వస్తాయని, చేసినవన్నీ నీవుచేసి మా పార్టీ అధినేత చంద్రబాబు, కుటుంబాన్ని ప్రమాణాలకు రమ్మనడం ఎంతవరకు సబబని, నిస్తాయి మరచి మాట్లాడుతిన్నావన్న సంగతి మరచిపోవద్దన్నారు. అధికార మదంతో మంత్రి గా ఉన్న సమయం లో ఏ రోజైనా నీ కులం వారికోసం పనిచేసావా అని ప్రశ్నించారు. వీటీపీఎస్ లో ఉద్యోగాల పేరుతో స్వయానా నీ కులం వారికే అన్యాయం చేసిన చరిత్ర నీది అని గుర్తు చేశారు. ఈ రోజు నీ క్రింద కు నీళ్ళు వచ్చేసరికి బి సీ లు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు. నిన్ను నమ్మి నీ కోసం ఎవరూ రారన్న విషయం తెలుసుకోవాలన్నారు. మరోసారి ఇలాంటి వెధవ కూతలు మానకపోతే బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు

# నకిలీ మద్యం కేసులో జోగి రమేష్ మీద వేదవ్యాస్ ఫైర్



**పెడన అక్టోబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ అడ్డంగా దొరికిపోయి ఇంకా బొంకడం ఆశ్చర్యంగా ఉందని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. మచిలీపట్నంలోని తన స్వగృహంలో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ హయాంలో అక్రమంగా బిల్లులు లేకుండా కోట్లాది రూపాయలు జే బ్రాండ్ మద్యం అమ్మారని, దాని వల్ల వేలాది మద్యం ప్రియులు రోగాల బారిన పడ్డారన్నారు. అక్రమార్జనతో బంగారు బిస్కట్లు సంపాదించుకున్న సంగతి తేటతెల్లమయిందన్నారు. దక్షిణాఫ్రికా నుంచి నకిలీ మద్యం ఫార్ములాను తీసుకువచ్చి జనార్ధనరావుతో కలసి అడ్డదిడ్డంగా వ్యాపారం చేసి అక్రమంగా కోట్లాది రూపాయలు సంపాదించేందుకు వేసిన పధకాలు తేటతెల్లమయ్యాయన్నారు. గతంలో అగ్రిగోల్డ్ కుంభకోణంలో చిక్కుకున్న జోగి రమేష్ తాజాగా జనార్ధనరావు స్టేట్మెంట్తో అక్రమార్జనలన్నీ తేటతెల్లమయ్యాయన్నారు. తంబళ్ళపల్లిలో ఆక్రమ మద్యం తయారీ కేంద్రం పెట్టి చంద్రబాబుపై బురద చల్లవచ్చన్న పన్నాగం విఫలమయిందన్నారు. టీడీపీ నాయకుడు జయచంద్రారెడ్డి సస్పెన్షన్ చేసిన అనంతరం ఇబ్రహీంపట్నంకు సరుకు తీసుకునివచ్చేందుకు పన్నాగం పన్ని జనార్ధనరావు స్టేట్మెంట్తో రెడ్ హ్యాండెడ్గా దొరికిపోయాడన్నారు. అక్రమార్జనకు నమ్మించి జనార్ధనరావును మోసం చేసి జోగి రమేష్ నకిలీ మద్యం తయారీ కేసులో ఇరుక్కు పోయాడన్నారు. చట్ట ప్రకారం జోగి రమేష్ను ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ విలేకరుల సమావేశం లో జనసేన నాజకులు చిలంకుర్తి పృద్విప్రసన్న, ముద్దినేని కొండా గుడివాడ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంఘం నూతన కార్యాలయం ప్రారంభోత్సవము.



**గిద్దలూరు, అక్టోబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గిద్దలూరు నియోజకవర్గంలోని స్థానిక గిద్దలూరు పట్టణంలోని ఆదర్శ బి.ఈడి కళాశాల అధినేత బుడత తిమ్మయ్య యాదవ్ వారి కుమారుడు డాక్టర్ బుడత హరి కిషన్ యాదవ్ , గిద్దలూరు నియోజకవర్గ యాదవ సంఘమునకు వారి కళాశాల ప్రాంగణంలో 20 సెంట్లు స్థలము యాదవ సంఘ కార్యాలయమునకు ఇస్తామని తెలిపిన వారికి కృతజ్ఞతా పూర్వకముగా సంఘ పెద్దలు ధన్యవాదములు తెలుపుచూ , వారు చూపిన ప్రాంగణంలో నూతన కంటైనర్ ను ఏర్పాటు చేసి, అక్కడ యాదవ సంఘం కార్యాలయమును గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య మరియు గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, జడ్పిటిసి బండ్లముడి వెంకటరాజు రిబ్బన్ కట్ చేసి కార్యాలయమును ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు గిద్దలూరు నియోజకవర్గ యాదవ సంఘం కమిటీ సభ్యులు జింక వెంకటేశ్వర్లు యాదవ్ , పందన బోయిన గోపాలకృష్ణ యాదవ్, మేకనబోయిన గురు ప్రసాద్ యాదవ్, కొత్తకోట పోలయ్య యాదవ్, డాక్టర్ మొర్రి పిచ్చయ్య యాదవ్ , దూదిపల్లి నరసింహులు యాదవ్ , కమ్మనేతుల విజయరామరాజు యాదవ్, మీసాల గోపాల్ యాదవ్, బండి గోపాల్ యాదవ్ , ఆవుల రాజు యాదవ్, బేస్తవారిపేట మండలం బసనేపల్లి ఎంపీటీసి పూజాల నారాయణ యాదవ్,సొసైటీ బ్యాంకు చైర్మన్ నరసింహ , వేల్పుల మహేంద్ర యాదవ్ , మోడీ పిచ్చయ్య అడ్వకెట్ యాదవ్ , శ్రీ వేణుగోపాల



స్వామి గుడి కమిటీ మెంబర్లు జంగాల బాలయ్య యాదవ్, నంద్యాల శ్రీనివాస్ యాదవ్ , చల్ల రమేష్ యాదవ్ మరియు యాదవ సంఘం ప్రముఖులు ఓబుల్ రావు యాదవ్ జింక బాలరాజు యాదవ్, బొంత వెంకటేశ్వర్లు యాదవ్, శనగల గోపాల్ యాదవ్, నాగేశ్వరరావు యాదవ్, పందర బోయిన హరికృష్ణ యాదవ్ , యాదవ్ ఎంప్లాయిస్ అసోసి యేషన్ సభ్యులు మరియు ఆర్టీసీ యాదవ్ ఉద్యోగులు, ఎలక్ట్రిసిటీ యాదవ ఉద్యోగులు, తదితరులు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేయడం జరిగినది.

# సంక్షేమ వసతి గృహాలలో మెరుగైన సౌకర్యాల ఆవశ్యకత

**(సి.హెచ్.ప్రతాప్)**

అందరి సంక్షేమమే లక్ష్యం" అని గొప్పగా చెప్పుకుంటున్న ప్రభుత్వాల పాలనలో, సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాల (బీసీ, గిరిజన) విద్యార్థులకు ఆశ్రయం కల్పించాల్సిన హాస్టళ్లు, గురుకులాలు దయనీయమైన స్థితిలో ఉన్నాయి. ఈ విద్యా సంస్థలు పేద విద్యార్థులకు ఆశాకిరణాలుగా ఉండాలి. కానీ, అనేకచోట్ల అవి కనీస మౌలిక వసతులు లేక, అపరిశుభ్రతకు నెలవుగా మారి, చిన్నారుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నాయి. ఈ దుస్థితి రాష్ట్రవ్యాప్తంగానే కాక, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో మరింత దారుణంగా ఉంది. విద్యార్థులపై జరుగుతున్న ఘోర నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యం పార్వతీపురం జిల్లా కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో జరిగిన విషాదమే. ఏళ్ల తరబడి కలుషిత నీరు తాగడం వల్లే అక్కడ ఇద్దరు విద్యార్థినులు దురదృష్టవశాత్తూ ప్రాణాలు కోల్పోవడం, మరో 140 మంది బాలికలు పచ్చకామెర్లకు గురై ఆసుపత్రుల పాలవడం మన ప్రభుత్వాల వైఫల్యానికి నిదర్శనం. ఇది కేవలం ఒక్క గురుకులం సమస్య మాత్రమే కాదు, చాలా వెనుకబడిన తరగతుల హాస్టళ్లలో ఉన్న భయంకరమైన పరిస్థితులకు అద్దం పడుతోంది. కలుషిత నీరు సరఫరా అవుతున్నా, మెనూ ప్రకారం ఆహారం అందకపోయినా, ఈ సమస్యలపై న్యాయస్థానాలు చీవాట్లు పెట్టినా పరిస్థితుల్లో మాత్రం మార్పు రావడం లేదు. హాస్టళ్లు, గురుకులాలలో మౌలిక వసతుల లేమి విద్యార్థుల ఆరోగ్యంపై, వారి విద్యాభవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది. తరగతి గదులు, వసతి గదులు శిథిలావస్థకు చేరుకోవడం, తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, సరైన పారిశుద్ధ్యం లేకపోవడం వల్ల అంటువ్యాధులు సులభంగా వ్యాపిస్తున్నాయి. ముఖ్యంగా, బాలికా వసతి గృహాలలో కనీసం సరిపడా మరుగుదొడ్లు, స్నానాల గదులు కూడా లేక విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గురుకులాల్లో కనీసం నాణ్యమైన ఆహారం అందక, పోషకాహార లోపం సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ అనారోగ్యకర వాతావరణం విద్యార్థులలో భయం, నిరాశను పెంచి, వారి ఏకాగ్రతను దెబ్బతీస్తుంది. వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి, ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఈ హాస్టళ్లు పునాదిగా పనిచేయాలి. అందుకే, ప్రభుత్వాలు ఈ మౌలిక వసతుల మెరుగుదలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన తక్షణ ఆవశ్యకత ఉంది. మొట్టమొదటగా, విద్యార్థులకు శుద్ధి చేసిన తాగునీరు అందించడానికి వాటర్ ప్లాంట్లను తక్షణమే ఏర్పాటు చేయాలి. హాస్టల్ ప్రాంగణాలలో పరిశుభ్రతకు పెద్దపీట వేసి, తరచూ తనిఖీలు నిర్వహించాలి. వైద్య సిబ్బందిని తప్పనిసరిగా నియమించి, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి. నాణ్యమైన, పౌష్టిక ఆహారం అందేలా కఠిన పర్యవేక్షణ చేయాలి. ఆహారంలో అవకతవకలకు పాల్పడే వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి. అంతేకాకుండా, హాస్టల్ సంక్షేమ అధికారుల పనితీరును ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించాలి. విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకునేందుకు ఒక పారదర్శక వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఈ హాస్టళ్లలో వార్డెన్లు, ఉపాధ్యాయులు, సహాయ సిబ్బంది కొరత లేకుండా చూడాలి. వారికి విద్యార్థుల పట్ల సేవాభావం, బాధ్యత ఉండేలా సరైన శిక్షణ ఇవ్వడం చాలా ముఖ్యం. డిజిటల్ తరగతి గదులు, మంచి గ్రంథాలయాలు వంటి సౌకర్యాలను కల్పించడం ద్వారా విద్య నాణ్యతను పెంచాలి. మొత్తంగా చెప్పాలంటే, బి.సి. హాస్టళ్లు, గురుకులాల నిర్వహణ విషయంలో ప్రభుత్వాల అలసత్వం క్షమించరానిది. ఈ వర్గాల విద్యార్థులు రేపటి పౌరులు, దేశ భవిష్యత్తు. వారి ఆరోగ్యం, విద్యకు భరోసా ఇవ్వడం ప్రభుత్వం యొక్క రాజ్యాంగ బాధ్యత మరియు నైతిక కర్తవ్యం. కేవలం నిధులు కేటాయించడం మాత్రమే కాకుండా, అవి సక్రమంగా, సమర్థవంతంగా వినియోగమయ్యేలా పటిష్టమైన చర్యలు తీసుకున్నప్పుడే ఈ హాస్టళ్లు నిజంగా పేద విద్యార్థుల కలలకు ఆశ్రయంగా నిలబడతాయి. లేదంటే, కలుషిత నీరు, కనీస వసతులు లేని ఈ హాస్టళ్లు మరింత మంది చిన్నారుల భవిష్యత్తును బలిగొనే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితిలో తక్షణ, సమూల మార్పు రావాల్సిన ఆవశ్యకత ఉంది.

# గంజాయి కేసులో 9 మంది అరెస్ట్



**జి.కొండూరు:అక్టోబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా,జి కొండూరు మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ శివారులోని శ్రీ వాణి కళాశాల రోడ్డులో గంజాయి అమ్ముతున్న వ్యక్తి తోపాటు గంజాయి తాగుతున్న మరో 8 మందిని బుధవారం పోలీసులు అరెస్ట్ అయ్యారు. జి.కొండూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చెవుటూరు శ్రీ వాణి కళాశాల రోడ్డులో గంజాయి విక్రయదారులు ఉన్నారని సమాచారం రావడంతో మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి చంద్రశేఖర్ సారథ్యంలో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడిలో ఏలూరు కు చెందిన ఉత్తరవల్లి జగదీష్ గంజాయి అమ్ముతుంటాడని,ఇతని దగ్గర నుంచి విజయవాడకు చెందిన నలుగురు యువకులు, మైలవరం పట్టణానికి చెందిన ఒకరు, జి.కొండూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన మరో ముగ్గురు వ్యక్తులు గంజాయి కొనుగోలు చేస్తూ పట్టుబడ్డారని ఎస్ ఐ సతీష్ కుమార్ తెలిపారు. వీరినుంచి 1కిలో 100 గ్రాముల గంజాయి, ఒక ఆటో, రెండు స్కూటీ లు సీజ్ చేసినట్లు తెలియజేశారు. నిందితులను కోర్టులో హాజరు పర్సనల్ ఉన్నట్లు ఎస్సై వెల్లడించారు.

# బూరగడ్డ ను కలసిన గుడివాడ ముద్దినేని



**పెడన వార్తప్రభ అక్టోబర్ 15** గూడూరు మండలంలోని మల్లవోలు లేళ్ళగరువు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం( పిఏసిఎస్ )లకు అధ్యక్షులుగా నియమితులైన ముద్దినేని వెంకటేశ్వరావు( కొండా )గుడివాడ వెంకటరావు లు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శాసనసభ మాజీ ఉపసభాపతి బూరగడ్డ వేద వ్యాస్ గారిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. తమకు ఈ పదవులు రావడానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వ్యాస్ ఇద్దరినీ శాలువాలతో సత్కరించి అభినందించారు.

# విజయలక్ష్మికి గ్రామస్తుల అశ్రు నివాళి....





**గుడ్లవల్లేరు:అక్టోబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని డోకిపర్రుకు చెందిన మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత పురిటిపాటి కష్ణారెడ్డికి మాతమూర్తి పురిటిపాటి విజయలక్ష్మి ఇటీవల మతి చెందారు. బుధవారం ఆమె పెద్ద కర్మను పురస్కరించుకుని గ్రామస్తులంతా విజయలక్ష్మి చిత్రపటానికి అశ్రు నివాళులర్పించేందుకు ప్యాలెస్ ఎదుట బారులు తీరారు. మెయిల్ వారు నిర్వహిస్తున్న కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ(సి.ఎస్.ఆర్) కింద గ్రామాభివద్ధిలో ఆమె పాత్ర కీలకమైనదని గ్రామస్తులు కొనియాడారు. పేద వర్గాలకు ఆమె ఎనలేని సేవలు అందించారన్నారు. తమకు తమ గ్రామానికి సేవలు అందించిన ఆ సేవామూర్తి విజయలక్ష్మి తమకు దూరం కావటం తమకు తీరని లోటు అని గ్రామస్తులంతా విజయలక్ష్మి చిత్ర పటానికి నివాళులర్పించేందుకు బారులు తీరారు.

# రోడ్డు అభివృద్ధికి..జంగిల్ క్లియరెన్స్ పనులు



**కోడూరు, అక్టోబర్15 (వార్తా ప్రభ) :**కోడూరు శివారు స్వతంత్ర పురం గ్రామంలో రోడ్డు అభివృద్ధి కొరకు కోడూరు మండల టిడిపి నేతలు జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు. రోడ్డుకి ఇరు ప్రక్కల పిచ్చి మొక్కలతో నిండి రోడ్డు పై నీరు నిలుస్తుందని, దానివల్ల నడిచేందుకు ఇబ్బందిగా ఉందని, రోడ్డు అభివృద్ధి పరచమని, గ్రామస్థుల అభ్యర్థన స్థానిక టిడిపి నేతలైన వీరంకి వెంకటేశ్వరరావు, బొడ్డు వెంకన్న ,మండల టిడిపి అధ్యక్షులు బండే శ్రీనివాసరావు దృష్టికి తీసుకు వచ్చారు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు తమ సొంత ఖర్చులతో,బుధవారం జేసీబీ సహాయంతో జగిల్ క్లిరెన్స్, రోడ్డు లెవల్ పనులు చేయించినట్లు శ్రీనివాసరావు తెలిపారు.

# పెడనలో అక్షరాంధ్ర శిక్షణా కార్యక్రమం



**పెడన అక్టోబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెడన పట్టణంలో బుధవారం నాడు అక్షరాంధ్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తోటమూల లోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో స్వయం సహాయక సంఘ సభ్యులకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం వాలంటీర్లకు శిక్షణను ఇచ్చారు. మండలంలోని 24 పంచాయితీలలో ఉన్న వయోజనులకు విద్య నేర్పించడమే ఈ శిక్షణ ఉద్దేశం అని ఎంపీడీవో అరుణ అన్నారు. ఈ కార్యక్రమంలో వయోజన వైద్య డిప్యూటీ డైరెక్టర్ షాజహాన్ మండల విద్యాశాఖ అధికారి వైవి హరనాద్ ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ ఏపిఎం శ్రీదేవి కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

# ప్రజలను గూడ్స్ వాహనాల్లో రవాణా చేస్తే కఠిన చర్యలు

**ఎస్ ఐ వెంకటేశ్వర్లు**



**నారాయణపేట అక్టోబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రం, సత్యనారాయణ చౌరస్తాలో ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మికంగా వాహనాలు తనిఖీలు నిర్వహించగా పత్తి కూలీలను ఓవర్ లోడ్ తో, ఒకే వాహనంలో 40 మందికి పైగా తరలిస్తున్న 05 గూడ్స్ వాహనాలను పట్టుకుని కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. మళ్ళీ రిపీట్ అయితే వాహనాలను సీజ్ చేసి కోర్టులో సబ్మిట్ చేయాల్సి ఉంటుందని ఎస్ఐ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రవాణా చట్ట ప్రకారం గూడ్స్ వాహనాలు కేవలం సరుకుల రవాణా కోసమే ఉపయోగించాలి వాటిలో వ్యక్తులను, కూలీలను, చిన్నపిల్లలను రవాణా చేయడం నేరమని తెలిపారు. గూడ్స్ వాహనాల్లో ప్రయాణించడం వల్ల తీవ్ర ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువ ఉంటాయని తెలిపారు. వాహనదారులు, డ్రైవర్లు గూడ్స్ వాహనాల్లో వ్యక్తులను తీసుకెళ్లినట్లు గుర్తించిన పక్షంలో సంబంధిత వాహనం పై చర్యలు తీసుకొని వానాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు కూడా తమ ప్రాణాలను ముప్పుగా మారే ఈ విధానాన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుసరించరాదని కోరారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు గౌరవించి సురక్షిత రవాణా కోసం బస్సులు, ఆటోలు, టాక్సీల వంటివి వాడాలి అని మీ ప్రాణాలు మీ చేతిలో ఉన్నాయి అని గుర్తుంచుకొని ప్రయాణం చేయాలని ఎస్ఐ తెలిపారు

# సత్యదేవుని ఆలయ జీర్ణోద్ధరణకు రూ.10వేల విరాళం...

**గుడ్లవల్లేరు:అక్టోబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గుడ్లవల్లేరు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థాన జీర్ణోద్ధరణ పనులకు బుధవారం రామిరెడ్డి మురళీమోహన్ రెడ్డి, మంగలక్ష్మి దంపతులు రూ.10,116 విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, నెహ్రూ పశువుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని సుబ్బారావు, కార్యదర్శి ఈడ్పుగంటి ఉమా, దేవస్థాన ధర్మకర్తలు మురాల నరేష్, రవి, బాబి, నాని తదితరులు పాల్గొన్నారు.



# నడుపూరులో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం



**పెడన అక్టోబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం భూమి ఆరోగ్యం భూసార పథకం గురించి వివరించడానికి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కృష్ణాజిల్లా మనోహర్ రావు జిల్లా వనరుల కేంద్రం నుంచి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ జ్యోతిరమణి వ్యవసాయ అధికారి పద్మజారాణి పెడన మండల వ్యవసాయ అధికారిని ఎస్ జెన్నీ నడుపూరు సచివాలయం నందు రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశాన్ని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మనోహర్ రావు రైతులకు వివరించారు. మట్టి నమూనాల ప్రాముఖ్యత, మట్టి నమూనాలు ఎట్లా సేకరించాలో రైతులకు జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ జ్యోతిరామణి వివరించారు. సాయిల్ హెల్త్ కార్డులు గురించి ఏవో పద్మజారాణి వివరించారు. రైతులు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని ఎస్ జెన్నీ తెలిపారు. పెడన మండలానికి మొత్తం 18 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు కన్నెపోటి సాయి కిరణ్ నీటి సంఘం అధ్యక్షులు పరసా వెంకటేశ్వరరావు నడుపూరు గ్రామ రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు

# శాస్త్ర సాంకేతిక రంగాల్లో అబ్దుల్ కలాం సేవలు

**మరువలేనివి : మారుబోయిన**



**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 15(వార్తాప్రభ )**మానవతా హనుమాన్ జంక్షన్ కార్యాలయంలో భారతరత్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

**విధ్యానిధికి 25 వేలు విరాళం:** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ విద్యానిదికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మాజీ అధ్యక్షుడు, డైరెక్టర్ కూరెళ్ళ సుబ్బాచారి 25,000 వేల రూపాయలు విరాళం మానవత రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు కు అందించారు. ఈ సందర్భంగా మారుబోయిన కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు ఏర్పాటుచేసిన విధ్యానిధికి ఆర్థిక సహాయం అందించిన కూరెళ్ల సుబ్బాచారి ని అభినందించారు. ఈ కార్యక్రమాల్లో మానవత ప్రతినిధులు గంటా ఇందిరాదేవి, పాబోలు గణేష్ బాబు, సత్యన్నారాయణ, జన్యావుల సత్యన్నారాయణ,వేగిరెడ్డి సూర్యనారాయణ, కొట్నాని రామచంద్రరావు, పి వి చలం, పి వి సుబ్బారావు, మరీదు వెంకటస్వామి, చక్కా సుబ్బారావు, బెజవాడ శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు

# దసరా ఉత్సవాలకై ఖతర్నాక్ స్కెచ్!!

● మంత్రముగ్ధుల్ని చేసే విధంగా నరకాసుర వధ ● కళ్ళు జిగేలుమనిపించేలా ఫైర్ వర్క్స్ ● స్టెప్పులేసే ఉత్సాహమిచ్చే మ్యూజిక్ సౌండ్ సిస్టం ● గుర్తుండి పోయేలా కల్చరల్ ప్రోగ్రామ్స్ ● నాలుకకి పసందుగా ఫుడ్ స్టాల్స్ ● శభాష్ అనిపించేలా ఏర్పాట్లు, నిర్వహణ ● సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)**దసరా ఉత్సవాలకై సింగరేణి సంస్థ ఆర్జీవన్ అధికారులు ఖతర్నాక్ స్కెచ్ వేసినట్లు స్పష్టంగా అర్థమవుతున్నది. ఎన్టిపిసి, రామగుండం నగరపాలక సంస్థ సౌజన్యంతో ఈనెల 19వ తేదీ ఆదివారం రోజు సాయంత్రం గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో దసరా, దీపావళి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. మంత్రముగ్ధుల్ని చేసే విధంగా నరకాసుర వధ, కళ్ళు జిగేలుమనిపించేలా ఫైర్ వర్క్స్, చిన్నారుల నుండి పెద్దల వరకు స్టెప్పులేసే ఊపును ఇచ్చే మ్యూజిక్ సౌండ్ సిస్టం, ప్రజలందరికీ గుర్తుండి పోయేలా కల్చరల్ ప్రోగ్రామ్స్, నాలుకకి పసందుగా ఫుడ్ స్టాల్స్, ఉత్సవాలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ శభాష్ అనిపించేలా ఏర్పాట్లు, నిర్వహణ చేపడుతున్నామని సంతోషం వ్యక్తం చేశారు. ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి, సినిమా యాక్టర్ సాగర్, కమెడియన్ అలీ, లేడీ సింగర్ మాధురి, జబర్దస్త్ టీమ్ , స్పెషల్ డాన్సర్స్ ఈ ఉత్సవాలలో హైలెట్ గా నిలిచిపోయే ప్రదర్శనను ఇస్తారని తెలిపారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబాలు, పట్టణ ప్రజలు అందరూ ఉత్సవాలలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనవిజయం చేయాలి అని మీడియా సాక్షిగా జీఎం ప్రజలను కోరారు. ఈ మీడియా సమావేశంలో ఎస్ఓటూ జీఎం, పర్సనల్ అధికారులు రవీందర్ రెడ్డి, హనుమంతరావు, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి!!

● సోషల్ మీడియాలో అనవసర లింక్స్ క్లిక్ చేయవద్దు ● ఈజీ మనీ ఫేక్ కాల్స్ నమ్మవద్దు ● రామగుండం సైబర్ క్రైమ్ ఏఎస్ఐ కృష్ణంరాజు






**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)**సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని రామగుండం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ కృష్ణంరాజు అన్నారు. బుధవారం గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... సైబర్ నేరాలు బాగా పెరిగాయని, ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వాట్సప్‌లో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయొద్దని అన్నారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఏ పోలీస్ అధికారి నేరుగా వాట్సప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని ఎవరైనా కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారన్నారు. అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1930లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సిబ్బంది సంతోష్, వెంకటేష్, సతీష్, కళాశాల లెక్చరర్లు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# "విజిబుల్ పోలీసింగ్"తో నేరాల నియంత్రణ!!

● నేర రహిత సమాజమే పోలీసుల ధ్యేయం ● ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి ● ఆధునిక టెక్నాలజీతో కేసుల దర్యాప్తు నిర్వహించాలి ● రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా





**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)**"విజిబుల్ పోలీసింగ్"తో నేరాల నియంత్రణ సాధ్యం అని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా పోలీసు అధికారులతో అన్నారు. ఈ మేరకు బుధవారం సిపి కార్యాలయంలో సెప్టెంబర్ నెల సమీక్ష సమావేశం నిర్వహించారు సిపి ఈ సమావేశంలో సిపి పలు సూచనలను చేశారు. పోలీస్ స్టేషన్లలో వచ్చే ఫిర్యాదుల ఆధారంగా వెంటనే కేసులు నమోదు చేయాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. కమ్యూనిటీ పోలీసింగ్ కు ప్రాధన్యత ఇవ్వాలని అన్నారు. నేరాల నియంత్రణ, కేసు దర్యాప్తులు, ప్రజా భద్రత కోసం అమలు చేస్తున్న ప్రత్యేక చర్యలకు సంబంధించిన కీలక అంశాలపై ప్రతేక దృష్టి సారించాలని అన్నారు. పోలీసు కమిషనరేట్ పరిధిలో నేరాలను అరికట్టేందుకు పోలీసులు మరింత కృషి చేయాలని, నేరస్తులను పట్టుకోవడంలో, నేరపరిశోధనలో సాంకేతిక ఆధారాలతో పాటు సీసీ కెమెరాలను వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. అంతర్ రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని ఆదేశించారు. అక్రమ రవాణా, దందాలు, అసాంఘిక కార్యకాలాపాలపై కఠినంగా వ్యవహారించాలి ఆదేశించారు.నేరాల నియంత్రణలో మరింత చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజల మనసులు చూరగొనాలని అన్నారు. ప్రజలకు ధైర్యం కల్పించేందుకు విజిబుల్ పోలీసింగ్ ను అనుసరించాలంటూ దాని ప్రాధాన్యాన్ని వివరించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ల పనితీరును అంచనా వేసేందుకు నేర సమీక్ష సమావేశాలు డివిజన్ పోలీస్ అధికారులు నిర్వహించాలని సూచించారు.

# అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు న్యూట్రిషన్ ప్రాధాన్యతపై చర్చా కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 15 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ ప్రాజెక్ట్ హైదర్‌నగర్ సెక్టర్ ఆర్.పి కాలనీ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ మాహా వేడుక భగంగా బుధవారం సమాజంలోని నాయకులు, అధికారులు యూ.హెచ్.డీ.ఎస్. బృంద సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి.డి.పీ.ఓ. రేణుక హాజరయ్యారు. హెల్త్ డిపార్ట్మెంట్ డాక్టర్ శివం, అంగన్వాడీ టీచర్లు, హెడ్ మాస్టర్ మేడమ్ గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 0-2 సంవత్సరాల పిల్లలకు "1000 రోజుల న్యూట్రిషన్ ప్రాధాన్యతపై చర్చించారు. గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా పుడుతుందని, తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణలో ప్రభుత్వం చేస్తున్న సేవలను వివరించారు. ముఖ్యంగా "బాలల పెంపకం", సానిటేషన్, స్వచ్ఛతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బాలలలో లెర్నింగ్ డెవలప్‌మెంట్, బ్రెయిన్ డెవలప్‌మెంట్ అంశాలపై ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో 80 శాతం హాజరు నమోదు కావడం ఈ కేంద్రానికి ప్రత్యేక సత్కారంగా నిలిచింది. అలాగే 3%-%6 సంవత్సరాల పిల్లల అంగన్వాడీ డ్రాయింగ్ కార్యక్రమాలను ప్రదర్శించారు. తల్లిపాలను తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. అంగన్వాడీ సూపర్వైజర్, సహాయ సిబ్బంది అందరూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎమ్మెల్యే గాంధీ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలి

## కాంగ్రెస్ నాయకులు బలరామ్ నేతృత్వంలో సేవా కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 15 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ జన్మదిన సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి వృద్ధులకు,గర్భిణీ స్త్రీలకు,పిల్లలకు,పేదలకు పాలు,పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బలరామ్ యాదవ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి శాసనసభ్యులు పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,డాక్టర్ లు, ఆస్పత్రి సిబ్బంది,కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# భూ వివాదల్లో ఓ సబ్ ఇన్స్పెక్టర్ బలవంతపు సెటిల్ మెంట్

**బాధితులను ఇబ్బదులకు గురి చేసిన వైనం**
**ఆత్మహత్యలే శరణ్యం అంటున్నా బాధితులు**





**తొర్రుర్,అక్టోబర్ 15 (వార్తా ప్రభ)** తొర్రుర్ పట్టణకేంద్రానికి చెందిన మంగళపల్లి ప్రసాద్ అన్న తమ్ముల భూ వివాదంలో బలవంతపు సెటిల్ మెంట్ చేసిన ఓ సబ్ ఇన్స్పెక్టర్ దళితుడైన ఆ బాధితున్ని గంటల తరబడీ స్టేషన్లో నిల్చోపెట్టి మానసిక వేధించి బలవంతంగా ఎస్ ఐ భూ సెటిల్ మెంట్ కాయతం వ్రాయించి బలవంతంగా సంతకాలు చేయించి ఇబ్బందులకు గురించేసిన ఘటన స్థానిక పట్టణ కేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్టేషన్లోనే సెటిల్మెంట్ చేసి ఈ విషయం బయటికి చెప్తే నీపై కేసు పెట్టి రిమాండ్ చేస్తానని బెదిరిస్తున్నాడని మంగళపల్లి ప్రసాద్ ఆయన భార్య కన్నీరు మున్నీరయ్యారు. ఇలాంటి ఎస్ఐ పై ఉన్నంతధికారులు చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. ఒకవైపు తెలంగాణ డిజిపి భూ వివాదల్లో పోలీసులు జోక్యం చేసుకోవద్దని ప్రకటించినప్పటికీ అయన ఆదేశాలను బేకాతర్ చేస్తున్న తొర్రురు లో ఓ ఎస్ఐ ఉన్నత అధికారుల ఆదేశాలను బేఖాతర్ చేయడం విశేషం.ఈ అధికారి గత కొద్ది రోజులుగా ధనార్జనే ధ్యేయంగా ఇలాంటి కార్యక్రమాలు చేపడుతూ తన ఇష్టరాజ్యాంగా వ్యవరిస్తూ ఉన్నత అధికారులను కూడా పక్కదారి పట్టిస్తున్నాడని వినికిడి. ఇలాంటి సెటిల్మెంట్ రాజాపై ఉన్నత అధికారులు చర్యలు చేపట్టకపోతే, బాధితులు ఆత్మహత్యలే శరణ్యమని చెప్పడం విశేషం. జిల్లా పరిధిలో రోజురోజుకు పోలీస్ శాఖలో అవినీతి అధికారులు రాజ్యమేలుతున్నారు అంటూ గతంలో కూడా వార్తలు వస్తున్నా ఇలాంటి అధికారులపై చర్యలు చేపట్టకపోవడం చర్చనీయాంశంగా మారింది. కావున డిజిపి ఇలాంటి అవినీతి అధికారుల చిట్టాను సత్వరమే తీసుకొని ఈ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# "సన్నిధి గొల్ల" కిషోర్ యాదవ్ ను కలిసిన రిషి యాదవ్.



**కూకట్ పల్లి, అక్టోబర్15(వార్తాప్రభ):** కలియుగ దైవం తిరుమల తిరుపతి దేవస్థానం మొదట తలుపులు తెరిచే "సన్నిధి గొల్ల" కిషోర్ యాదవ్ ను యాదవ యువనేత రిషి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు..బుధవారం ఉదయం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానంతరం సన్నిది గొల్ల కిషోర్ యాదవ్ రిషి యాదవ్ శ్రీవారి ఆలయ ప్రాంగణంలో కలిశారు. ఈ సందర్భంగా రుషి యాదవ్ మాట్లాడుతూ చాలా రోజుల తర్వాత కిషోర్ అన్నాను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.

# పశువులకు సకాలంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**

**నారాయణపేట అక్టోబర్ 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నారాయణపేట జిల్లాలోని అన్ని గ్రామాలలో నిర్ణీత షెడ్యూలు ప్రకారం పశువులకు సకాలంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. జిల్లా కేంద్రంలోని బాహర్ పేటలో బుధవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. పశువులకు వేసే టీకాల కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం ఇటీవలే ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిందని, ఆ పథకం కింద రాష్ట్రంలోనీ నాలుగు జిల్లాలు జనగామా,నాగర్ కర్నూల్, గద్వాలతో పాటు నారాయణపేట జిల్లాను కూడా ఎంపిక చేసిందని గుర్తు చేశారు. అయితే ఆ పథకంలో వ్యవసాయ అనుబంధ శాఖలతో పాటు పశుసంవర్ధక, డైరీ, ఫిషరీస్, 11 అనుబంధ శాఖలలోని పారా మీటర్స్ ల అభివృద్ధి చేయడం జరుగుతుందని, అందులో భాగంగానే పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. దాదాపు లక్ష టీకాల డోసులు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలోని అన్ని గ్రామాల్లో పశువులకు టీకాలు వేయించాలని కలెక్టర్ పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పశువైద్యాధికారి, అనిరుద్ చారి, తదితరులు పాల్గొన్నారు

వార్తా ప్రభ

# హైదరాబాద్

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ....



**హైదరాబాద్ అక్టోబర్ 15 (వార్తాప్రభ)** : బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆశీస్సులతో బుధవారం నామినేషన్ దాఖలు చేయడానికి నగరంలోని తెలంగాణ భవన్ నుంచి బయల్దేరిన బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ కు బోరబండ డివిజన్ ఇంచార్జ్, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేశారు.

## కుత్బుల్లాపూర్ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నా : ఎమ్మెల్యే



**దుండిగల్, అక్టోబర్ 15, (వార్తాప్రభ)** : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి సారెగూడెంలో 17.00 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన "కమ్యూనిటీ హాల్" ను బుధవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కుత్బుల్లాపూర్ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నానని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం ద్వారా సమీప కాలనీల వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, సాయి యాదవ్, మహేందర్ యాదవ్, నాయకులు బాల్ రాజ్, శ్రీశైలం, వీరస్వామి, శ్రీను, నాగార్జున, మల్లేష్, దర్శన్, సత్యనారి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## తాడిబోయిన రామస్వామి యాదవ్ నేతృత్వంలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతోత్సవం





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 15 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ లో గల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.బసవలింగం అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య ఎస్.సుధాకర్ బాబు ( హెచ్ యు సి మానవ వనరుల విభాగాధిపతి) మాట్లాడుతూ భారతదేశ 11వ రాష్ట్రపతిగా, భారత అంతరిక్ష మరియు సైనిక పరిశోధనల పురోగతికి గణనీయమైన కృషి చేసిన అత్యుత్తమ విద్యా వేత్తలలో కలాం గారు ఒకరన్నారు.భారతదేశ అణు సామర్థ్యాలకు ఆయన విశేషమైన కృషి చేశారు భారతరత్న అబ్దుల్ కలాం జన్మదినోత్సవాన్ని జాతీయ విద్యార్థి దినోత్సవంగా జరుపుకుంటున్నామనీ,అందుకు కారణం విద్య పట్ల ఆయనకు ఉన్న లోతైన నిబద్ధత మరియు విద్యార్థులతో ఆయనకు ఉన్న అనుబంధం,సమాజంలో విద్యార్థుల ప్రాముఖ్యతను తెలియజేసేందుకు జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని జరుపుకుంటున్నమని అన్నారు.అంతర్జాతీయ స్థాయిలో అనేక విశ్వవిద్యాలయాలు ఆయనను గౌరవ డాక్టరేట్లు మరియు బిరుదులతో సత్కరించడం జరిగిందని తెలిపారు.అలాగే మద్యపానము,ధూమపానము, మాదకద్రవ్యాల వినియోగం వంటి చెడు అలవాట్లకు దూరముగా ఉండటం,సమయాన్ని వృధా చేసే సోషల్ మీడియాకు దూరంగా ఉండటం చాలా మంచిది.అంతే కాకుండా నిత్యము వ్యాయామము,మెడిటేషన్,యోగా చేయడం,పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు,ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ,ప్రపంచ విద్యార్థులకు ధీటుగా రాణించి అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవడానికై కలలు కని వాటి సాకారానికై కృషి చేసి, దేశాభివృద్ధిలో పాలు పంచుకొని మన దేశ కీర్తి ప్రతిష్టలను యినుమడింప చేయాలన్నారు.భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి.చేతి వ్రాత బాగుండాలి.నిత్యము పుస్తక పఠనము చేయాలి.విద్య తోటే జ్ఞానము,ధైర్యము కలుగుతాయి. అప్పుడే మనం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడి విజయం సాధించగలుగుతామన్నారు.అదే మనము కలాం కి అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి, నరోత్తమ రెడ్డి,చంద్రశేఖర్,మంగ,రోజమ్మ విద్యార్థిని, విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొత్తపల్లి కోటేశ్వరరావు, శివరామకృష్ణ,విష్ణుప్రసాద్, జనార్ధన్,పాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.